సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

శనివారం | 22 మార్చి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 150
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. అష్టమి రా.12.34, మూల రా.11.07, వర్జ్యం ఉ.7.54 నుంచి
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.22 నుంచి 7.56 వరకు

# బొగ్గు నిల్వలతో భారత్ వృద్ధి

- 1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంపై పిఎం అభినందనలు
- బొగ్గు దొంగతనాలను నిలువరించడం వల్లే ఉత్పత్తి పెరిగింది
- కోల్ ఇండియా నిరంతర కృషి బహు ప్రశంసనీయం
- సమాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ



చరిత్రలో ఒక మైలురాయిని సృష్టిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారతదేశం రికార్డు స్థాయిలో 1-బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని దాటిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉందని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది.

6లో

## మార్కెట్‌లోకి కొత్త మద్యం బ్రాండ్లు

క్వార్టర్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగే అవకాశం



3లో

## ఆనందోత్సహాలతో కశ్మీర్



6లో

- కశ్మీర్‌లో ఇప్పుడు సినిమాహాళ్లు నిండుతున్నాయి
- కేంద్ర హోమ్‌మంత్రి షా

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు
- సూచీలపై ఐటీ రంగంలోని షేర్ల అమ్మకాల ఒత్తిడి
- ఆచితూచి వ్యవహరిస్తున్న ఇన్వెస్టర్లు

# ప్రతి రాష్ట్రంలో వెంకన్న ఆలయం

## ఆలయాల నిర్మాణాల కోసం ట్రస్ట్ ఏర్పాటు

రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం.



2లో

- ప్రతి రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం...అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖ రాస్తాం
- తిరుపతిలో దేవలోక్, ఎంఆర్కేఆర్, ముంతాజ్ హెటల్స్‌కు కేటాయించిన 35 ఎకరాలు రద్దు
- 24 క్లైమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనే
- మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం
- అనంతరం భక్తులకు అన్న వితరణ కేంద్రంలో భోజనం వడ్డించిన సీఎం, కుటుంబ సభ్యులు
- తిరుమలలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# టెక్నాలాజీతోనే నేరాల నియంత్రణ




2లో

- శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీపడకండి
- చిన్నారులు, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం
- ప్రతి 3 నెలలకోసారి శాంతిభద్రతలపై డీజీపీ కార్యాలయంలో జరిగిన సమీక్షలో హోమ్‌మంత్రి అనిత

## విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్




2లో

- రానున్న 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని ప్లాన్ విడుదల
- ప్రజాభిప్రాయ సేకరణ
- వారి నుంచి వచ్చే మార్పులను పరిగణనలోకి తీసుకోనున్న ప్రభుత్వం

విశాఖ అభివృద్ధికి సంబంధించి నాలుగు నెలల్లోగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు మంత్రి నారా యణ...రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని వైజాగ్ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామన్నారు

# సాగు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదు

- ఇరిగేషన్, రెవిన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి
- ఎస్ఈ నుండి కింది స్థాయి అధికారులు వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలి జలవనరుల శాఖ అధికారులతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి నిమ్మల



2లో


సాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తురాదని రబీ సీజన్ మరో పది, పదిహేను రోజుల్లో ముగుస్తుండటంతో కాలువల ఆయకట్టు చివరి రైతులకు సాగు నీరందించేందుకు వాటర్ మేనేజ్‌మెంట్ చేసుకోవాలని జలవనరుల శాఖ అధికారులను, కలెక్టర్లను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

## అంతా ఇంతే!




ఫొటోలో కలవడం కాదు, పార్టీలో కలిస్తే బాగుండు

## రాష్ట్రస్థాయి భూవ్యవస్థాపన దిశా నిర్దేశక సదస్సు




2లో

- మూడు నెలల్లో భూ వివాదాల సమస్యలు పరిష్కారం
- జాయింట్ కలెక్టర్లు నేరుగా పర్యవేక్షణ
- డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం
- రెవిన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా

భూసంబంధిత పెండింగ్ సమస్యలను మూడునెలల్లోపుగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రెవెన్యూ (లాండ్స్)శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా తెలిపారు. రాష్ట్రంలోని భూవ్యవస్థాపన విధానాలను బలోపేతం చేయడం, విధానాలను అమలు చేయడం లక్ష్యంగా రాష్ట్రస్థాయి భూవ్యవస్థాపన దిశా నిర్దేశక కార్యక్రమం శుక్రవారం విజయవాడలో జరిగింది.

## ఎన్ఎండీ ఫరూఖ్‌కు భార్యావియోగం

- ఏపీ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ ఇంట్లో తీవ్ర విషాదం
- మంత్రి ఫరూఖ్ భార్య షహనాజ్ కన్నుమూత
- తీవ్ర అనారోగ్యంతో మృతి
- రేపు నంద్యాలలో అంత్యక్రియలు



వివరాలు-2లో

## పోసానికి బెయిల్ మంజూరు



- సీఐడీ కేసులో బెయిల్ మంజూరు
- పోసానికి బెయిల్ మంజూరు చేసిన గుంటూరు కోర్టు
- ఏపీలో పోసానిపై 19 కేసులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక పోసానికి తిప్పలు!

వివరాలు-2లో

## రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ

- 100 బృందాలతో తనిఖీలు
- మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై దాడులు
- ఆకే రవి కృష్ణ, ఐజీ, ఈగల్ విభాగాధిపతి



3లో

రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నిర్దేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, స్థానిక పోలీసులు, డ్రగ్స్ డిపార్ట్‌మెంట్‌ల ఆధ్వర్యంలో టీమ్‌గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీలపై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఐజీ ఆకే రవి కృష్ణ, తెలిపారు.



## సిఎస్‌తో భేటీ అయిన న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కళాశాల బృందం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కళాశాలకు చెందిన పలువురు అధికారులతో కూడిన బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశం అయింది.మేజర్ జనరల్ సిపి సంగ్ర() () నేతృత్వంలోని ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఆర్డిఓ తదితర విభాగాలకు చెందిన అధికారుల బృందం వారి స్టడీ టూర్ లో భాగంగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా సిఎస్ తో సమావేశం కావడం జరిగింది. ఈసందర్భంగా ఆబృందం ప్రతినిధులు రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి సిఎస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వారికి వివరించారు.ముఖ్యంగా స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు పది సూత్రాల ప్రణాళిక ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అదే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలులో సాంకేతిక వినియోగం గురించి సిఎస్ విజయానంద్ వారికి వివరించారు.ఇటీవల రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెట్టి ప్రజలకు ఏవిధంగా సులభంగా పౌర సేవలు అందిస్తుందీ వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 970 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం ఉందని తీర ప్రాంతంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ నూతన ఓడరేవుల నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల గురించి సిఎస్ విజయానంద్ ఎన్డిసి ప్రతినిధి బృందానికి వివరించారు. రాబోయే దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా,సర్వీస్ సెక్టార్,తయారీ రంగం, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కానుందని తెలిపారు. అందుకనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక ప్రాజెక్టులను చేపడుతున్నట్టు తెలిపారు.అంతేగాక వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున సాంకేతికత వినియోగం, ఉద్యాన వనరంగం,ప్రకృతి సేద్యం వంటి రంగాల్లో దేశంలో ఏపిని మొదటి స్థానంలో నిలిపేందుకు చేస్తున్న కృషిని సిఎస్ వారికి వివరించారు.

# ఆలయాల నిర్మాణాల కోసం ట్రస్ట్ ఏర్పాటు

● ప్రతి రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం...అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖ రాస్తాం ● తిరుపతిలో దేవలోక్, ఎంఆర్కేఆర్, ముంతాజ్ హోటల్స్‌కు కేటాయించిన 35 ఎకరాలు రద్దు ● 24 క్లైమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనే ● మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం ● అనంతరం భక్తులకు అన్న వితరణ కేంద్రంలో భోజనం వడ్డించిన సీఎం, కుటుంబ సభ్యులు ● తిరుమలలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బంధీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తన మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో సీఎం మాట్లాడారు.

**వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా**

దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నాం. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాం. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైంది. అన్నదానం ఒక మహత్తర కార్యక్రమం. ఇది శాశ్వతంగా జరుగుతుంది. నేను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించా. మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చాం. ఏడు కొండలు వేంకటేశ్వరస్వామి సొంతం. ఇక్కడ అపవిత్రం చేయడం, వ్యాపారాలు జరగకూడదు. గతంలో అసెంబ్లీలో ఏడుకొండలు కాదు 5 కొండలు అని వ్యాఖ్యానించినప్పుడు పోరాడాం. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలో నాపై 24 క్లైమోర్‌మైన్స్ పేల్చారు. అన్ని క్లైమోర్స్ పేల్చినప్పుడు నేను ప్రాణాలతో బతికేవాడిని కాదు..సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టారు. ఇందులో వేంకటేశ్వరస్వామి మహిమ ఏంటో ఆలోచించుకోవాలి. 24 క్లైమోర్ లు పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరు. వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికాను.

**3 హోటళ్లకు కేటాయించిన భూమి రద్దు చేస్తున్నాం**

గత ఐదేళ్లలో తిరుమల పవిత్రత కోసం చాలా పోరాటాలు చేశాం. అందుకే అధికారంలోకి వచ్చాక వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచే ప్రక్షాళన చేపడతామని చెప్పి చేశాం. కొండకు ఆనుకుని ఉన్న దేవలోక్, ముంతాజ్, ఎంఆర్కేఆర్ హోటల్స్‌కు అనుమతులు ఇచ్చి 35.32 ఎకరాలు కేటాయించారు. ఈ కేటాయింపులను రద్దు చేస్తున్నాం. ఏడు కొండలు ఆనుకుని ఎవరూ వ్యాపారం చేయడం, అపవిత్రం చేయడానికి వీల్లేదు. టీటీడీలో పని చేసే ప్రతి ఒక్కరినీ కోరుతున్నాం...వేంకటేశ్వర స్వామి పవిత్రను కాపాడటానికి ఒకడుగు ముందుకేయాలి గానీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరించ వద్దు. దేశం, ప్రపంచంలో వేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటానికి కంకణం కట్టుకున్నాం. టీటీడీలో పని చేసేవారు హిందువులై ఉండాలి...ఇతర మతస్తులను గౌరవ ప్రదంగా మరోచోట అవకాశం కల్పిస్తాం. క్రిస్టియన్, ముస్లిం ఆలయాల్లో కూడా ఇతర మతస్తులు ఉండరు. ఏ మతానికి సంబంధించిన ఆలయాల్లో ఆ మతం వారే ఉంటారు. దేశంలోని అన్ని రాజధానుల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మించాలని సంకల్పించాం. దీనికోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాస్తాం. ప్రపంచ దేశాల్లో హిందువులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మిస్తాం. అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

**నారా దేవాన్ష్ పుట్టిన రోజు నేపథ్యంలో** : తిరుమల శ్రీవారి దర్శనానంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడుతూ టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని భక్తులు ముఖ్యమంత్రివర్యులు వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. తమ మనువడు నారా దేవాన్ష్ 11వ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక్కరోజు అన్నప్రసాదానికి అయ్యే రూ.44లక్షల ఖర్చును ఆన్‌లైన్ ద్వారా విరాళంగా అందించారు.







## రాష్ట్రస్థాయి భూవ్యవస్థాపన
# దిశా నిర్దేశక సదస్సు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భూసంబంధిత పెండింగ్ సమస్యలను మూడునెలల్లోపుగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రెవెన్యూ (లాండ్స్)శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా తెలిపారు. రాష్ట్రంలోని భూవ్యవస్థాపన విధానాలను బలోపేతం చేయడం, డిజిటల్ భూవ్యవస్థాపనను మెరుగుపరచడం, సమర్థవంతమైన పరిపాలనా విధానాలను అమలు చేయడం లక్ష్యంగా రాష్ట్రస్థాయి భూవ్యవస్థాపన దిశా నిర్దేశక కార్యక్రమం శుక్రవారం విజయవాడలో జరిగింది. సిసోడియా మాట్లాడుతూ భూవ్యవస్థాపనకు సంబంధించిన అన్ని రెవెన్యూ కార్యక్రమాలు జాయింట్ కలెక్టర్‌ల నేరుగా పర్యవేక్షణలో ఉంటాయని స్పష్టం చేశారు. డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం కీలకమని, ఏవైనా నిర్లక్ష్యంగా లేదా తప్పుగా నమోదు చేసిన సమాచారం ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. భూవ్యవస్థాపనకు సంబంధించిన చట్టాలు ఇప్పటికే స్పష్టంగా ఉన్నందున రాష్ట్రస్థాయిలో అదనపు స్పష్టత అవసరం లేదని పేర్కొన్నారు. భూవ్యవస్థాపన సక్రమంగా జరిగేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, ఇందుకు డిజిటల్ పాలన, సమర్థవంతమైన విధానాలు, ఖచ్చితమైన భూ రికార్డులు కీలకమని తెలియజేశారు. పబ్లిక్ ట్రస్ట్ పెంచేందుకు పారదర్శకత, ఖచ్చితమైన అమలు విధానం అవసరమని, జాయింట్ కలెక్టర్‌లు అన్ని చర్యలను నేరుగా పర్యవేక్షిస్తారని అన్నారు. జయలక్ష్మి మాట్లాడుతూ భూసంబంధిత ప్రక్రియలను సులభతరం చేయడం, ముఖ్యంగా వెబ్ ల్యాండ్, ఫ్రీహోల్డ్ హౌస్ సైట్లు, హౌస్ సైట్ల కేటాయింపువంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలియజేశారు. ఈ క్రమంలో ఐదుగురు సభ్యులతో కూడిన నాలుగు చిన్న గ్రూపులను ఎంపిక చేసి ఈ విషయాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే వేసిన లేఅవుట్ లలో అదనంగా, ఖాళీ భూమి అందుబాటులో ఉంటే, దాన్ని కొత్త హౌస్ సైట్ల కేటాయింపుకు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. అదనపు సిసిఎల్‌ఏ, సెక్రటరీ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి రిసర్వే, భూ హక్కులు, ఆక్రమణలు, డిజిటల్ భూవ్యవస్థాపన వ్యవస్థలు వంటి కీలక అంశాలపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సంయుక్త కలెక్టర్స్ అనుమానాలను నివృత్తి చేశారు. జాయింట్ కలెక్టర్‌లు, రెవెన్యూ డివిజనల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## పోసానికి బెయిల్ మంజూరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళికి సీఐడీ కేసులో గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. బుధవారం నాడు పోసాని బెయిల్ పిటిషన్ పై తీర్పును వాయిదా వేసిన కోర్టు.. శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మురళి బెయిల్ పిటిషన్పై గుంటూరు కోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈనెల 21కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు గుంటూరు సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోసాని బెయిల్ పిటిషన్పై రెండజుల క్రితం విచారణ జరగగా . న్యాయస్థానం ఇవ్వాల్టికి వాయిదా వేసింది.కోర్టు ఉత్తర్వుల మేరకు గుంటూరు జిల్లా జైలులో ఉన్న ఆయన్ను మంగళవారం కస్టడీలోకి తీసుకున్న సీఐడీ పోలీసులు జీజీహెచ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీఐడీ కార్యాలయంలో ఉ.11 గంటల నుంచి మ.2 గంటల వరకు విచారించారు. ఆ తర్వాత గుంటూరు జిల్లా కోర్టు ఆవరణలోని స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ ప్రొహిబిషన్/ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ్నుంచి పోసానిని తిరిగి గుంటూరు జిల్లా జైలుకి తరలించారు. ఈ కేసులో బుధవారం కోర్టులో విచారణ జరిగింది. శుక్రవారం తిరిగి విచారించిన కోర్టు.. పోసానికి ఫ్రుల్తో బెయిల్ మంజూరు చేసింది.

# నేరాల నియంత్రణలో టెక్నాలజీ కీలకం

● శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీపడకండి ● చిన్నారులు, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ● ప్రతి 3 నెలలకోసారి శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష ● పటిష్ట భద్రతతో శాసనసభ సమావేశాల నిర్వహణ అభినందనీయం ● కలెక్టర్ల సదస్సును కూడా సమర్థవంతంగా నిర్వహిద్దాం ● నేరం జరగ్గానే నిందితులను పట్టుకోవడం మంచి పరిణామం ● 'హెల్మెట్' ధరించని వారిపట్ల సున్నితంగా వ్యవహరించాలన్న హెూంమంత్రి ● రౌడీయిజం తగ్గించేదిశగా రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టండి ● డీజీపీ కార్యాలయంలో జరిగిన సమీక్షలో హెూంమంత్రి అనిత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేరాల నియంత్రణలో టెక్నాలజీ చాలా కీలకమని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీపడవద్దని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. చిన్నారులు, మహిళల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు.నేరం జరగ్గానే నిందితులను పట్టుకోవడం మంచి పరిణామమని పోలీసు యంత్రాంగం కష్టాన్ని మెచ్చుకున్నారు. సీసీటీవీలు, డ్రోన్ల వంటి టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటే నేరాలను మరింత తగ్గించవచ్చన్నారు. మంగళగిరిలోని డీజీపీ ప్రధాన కార్యాలయంలో హోంమంత్రి అనిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 3 నెలలకోసారి శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశం ప్రారంభమవగానే పటిష్ట భద్రతతో శాసనసభ సమావేశాల నిర్వహణకు కృషి చేసిన పోలీసులందరినీ హోంమంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఈ నెల 25,26 తేదీల్లో జరగనున్న కలెక్టర్ల సదస్సుకు కూడా సమర్థవంతంగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో పురోగతిపై హోంమంత్రి జిల్లాల ఎస్పీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్నూలు, నంద్యాల, కడప జిల్లాలలో ఇప్పటికే సుమారు 24వేల సీసీ కెమెరాలు ఇన్స్టాల్ అయినట్లు కర్నూలు రేంజ్ డీఐజీ తెలిపారు. జిల్లాల వారీగా డీజీపీ హరీష్ గుప్తా ఇచ్చిన లక్ష్యాలను చేరుకునే దిశగా కృషి చేస్తున్నట్లు హోంమంత్రికి ఎస్పీలు వివరించారు. 'హెల్మెట్' ధరించని వారిపట్ల సున్నితంగా ముందుకెళ్లాలని నగర కమిషనర్లకు హోంమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైనచోట కఠినంగా ఉంటూనే కొన్నిచోట్ల పట్టువిడుపుతో వ్యవహరించాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడుకోవడమే లక్ష్యంగా పోలీసులు నిర్వహిస్తున్న హెల్మెట్ డ్రైవ్‌ను హోంమంత్రి ప్రశంసించారు. రెవెన్యూపరమైన కేసులలో మరింత వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ బాధ్యత నిర్వహించాలన్నారు. అందుకోసం రెవెన్యూ శాఖతో నిరంతరం పోలీస్ శాఖ సమన్వయం చేసుకోవాలన్నారు. న్యాయపరమైన చిక్కుముడులున్న కేసులపైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో రౌడియిజం, పబ్లిక్ న్యూసెన్స్ కేసులపైనా హోంమంత్రి ఆరా తీశారు. వాటిని నియంత్రించేందుకు పాత రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని హోంమంత్రి ఆదేశించారు. హోంమంత్రి అనితను రాష్ట్ర పోలీస్ సంఘం ప్రతినిధులు కలిశారు. పోలీసులకు రావలసిన సరెండర్లు, ఏరియర్లను ఇప్పించాలని కోరుతూ వారు వినతిపత్రం అందజేశారు. సమీక్ష సమావేశం ముగించుకుని క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన హోంమంత్రి అనితని కొంతమంది హిజ్రాలు కలిశారు. ఇటీవల అనకాపల్లి హిజ్రా హత్య కేసులో ప్రభుత్వం, పోలీసుల స్పందనను మెచ్చుకుంటూ వారు ప్రత్యేకంగా హోంమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఓ హిజ్రాకు సంబంధించిన పోస్టింగ్ గురించి హోంమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్జీవో, వన్ స్టాప్ సెంటర్లలో గతంలో ఉద్యోగాలుండేవని ప్రస్తావించారు. చదువుకున్న అర్హతలను బట్టి గౌరవప్రదంగా ఉద్యోగం చేసి బతకాలనుకునే హిజ్రాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని హోంమంత్రిని కోరారు. సమీక్షకు డీజీపీ హరీష్ గుప్తాతో పాటు ఐజీ,డీఐజీ స్థాయి పోలీస్ ఉన్నతాధికారులు, విజయవాడ, విశాఖపట్నం పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, డీజీపీ కార్యాలయంలోని పోలీస్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## ఎన్ఎండీ ఫరూఖ్‌కు భార్యావియోగం
### సంతాపం తెలిపిన ప్రముఖులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ కు భార్యావియోగం కలిగింది. ఆయన భార్య షహనాజ్ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని సీఎం చంద్రబాబు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని, ఈ కష్ట సమయంలో గుండె నిబ్బరంతో ఉండాలని మంత్రి ఫరూఖ్ ను కోరుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవిత భాగస్వామి దూరమైన బాధను తట్టుకునే మనోధైర్యాన్ని ఫరూఖ్ గారికి ఇవ్వాలని దేవుడ్ని కోరుకుంటున్నానని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ గారి అర్ధాంగి షహనాజ్ గారు పవిత్ర రంజాన్ మాసంలో ఇంతిఖాల్ అయ్యారని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆమెకు జన్నత్ లో ఉన్నతమైన స్థానం ప్రసాదించాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఫరూఖ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు.

## సాగు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తురాదని రబీ సీజన్ మరో పది, పదిహేను రోజుల్లో ముగుస్తుండటంతో కాలువల ఆయకట్టు చివరి రైతులకు సాగు నీరందించేందుకు వాటర్ మేనేజ్మెంట్ చేసుకోవాలని జలవనరుల శాఖ అధికారులను, కలెక్టర్లను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఆయన శుక్రవారం జలవనరుల శాఖ ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, జిడిఎస్, కర్నూలు, ఒంగోలు జిల్లాల సిఈలతో పాటు వారి పరిధిలోని ఎస్ఈలు, ఈఈ లతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేసీ కెనాల్ ఆయుకట్టు, నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల ఆయుకట్టు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఆయుకట్టు పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందించాలని మంత్రి రామానాయుడు ఆదేశించారు. నంద్యాల, పల్నాడు, ప్రకాశం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల కలెక్టర్ల తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి రామానాయుడు, సాగునీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుంటూ వారాబంది పగడ్బందీగా నిర్వహిస్తూ, ఆఖరి ఎకరం వరకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ ముగుస్తుండడంతో ఎస్ఈ స్థాయి అధికారుల నుంచి, ఈఈ లు, డిఈఈ లు, ఏఈఈ ల వరకు క్షేత్రస్థాయిలో ఉండి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీ పంటకు రానున్న పది, పదిహేను రోజులు ఎంతో కీలకం అని, రైతులకు సాగునీరు అందించే విషయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. కాలువల పూడికలు, తూడు, లాకుల మరమ్మత్తులు వంటి సమస్యలను అధిగమించి రైతుల పంటను కాపాడాలని మంత్రి తెలిపారు.

# విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

● రానున్న 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని ప్లాన్ విడుదల ● ప్రజాభిప్రాయ సేకరణ ● ప్రజల నుంచి వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోనున్న ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ అభివృద్ధికి సంబంధించి నాలుగు నెలల్లోగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు మంత్రి నారాయణ...రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని వైజాగ్ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామన్నారు...గత ప్రభుత్వంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని..మళ్లీ మార్పులు చేసి ప్రజాభిప్రాయంతో ఫైనల్ ప్లాన్ విడుదల చేస్తామని తెలిపారు...విశాఖపట్నం నగర అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై జీవీఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష చేసారు...అమరావతి సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు,వెలగపూడి రామకృష్ణ బాబు,కొణతాల రామకృష్ణ,పంచకర్ల రమేష్,వంశీ కృష్ణ శ్రీనివాస్,విష్ణు కుమార్ రాజు, ఏపీ యు ఎఫ్ఐ డీసీ చైర్మన్ పీలా గోవింద్, వివిఎం ఆర్ డిఏ చైర్మన్ ప్రణవ గోపాల్,రెవిన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా,మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, కమిషనర్ విశ్వనాథ్,ఇతర అధికారులు హాజరయ్యారు..వైజాగ్ లో రోడ్ల విస్తరణ,ట్రాఫిక్ సమస్యలు,మెట్రో రైల్ ప్రాజెక్ట్, భూముల ఆక్రమణ,తాగునీటి సమస్య,టీడీఆర్ బాండ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి వంటి అంశాలను సమావేశంలో ఎమ్మెల్యేలు ప్రస్తావించారు.. .సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడారు. గతంలో స్వార్థం కోసం విశాఖ మాస్టర్ ప్లాన్ రూపొందించారు..తిరిగి మళ్లీ మార్పులు చేసి మాస్టర్ ప్లాన్ ఆన్లైన్ లో ఉంచుతాం.ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తాం.మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టి లో పెట్టుకుని చేయాలి..కొన్ని చోట్ల రోడ్లు వెడల్పు చేయాల్సి ఉంది..మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్ లో భాగమే...దీనిపై కూడా సమావేశంలో చర్చించాం..8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయి.టీడీఆర్ బాండ్లపైనా సమావేశంలో చర్చించాం...టీడీఆర్ బాండ్ల పై అన్ని మున్సిపాలిటీ లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోంది.అన్నీ త్వరలో నే పరిష్కారం అవుతాయి...భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయి..దీంతో రోడ్ల విస్తరణ చెయ్యాల్సి ఉందితాగు నీటిసమస్య కూడా ఉంది...అన్ని సమస్యలు పరిష్కరిస్తాం...విశాఖ అభివృద్ధి కొరకు సీఎం గారి ఆదేశాలతో ముందుకెళ్తున్నాం.



**కొణతాల రామకృష్ణ.ఎమ్మెల్యే.**

వైజాగ్ అభివృద్ధి పై జరిగిన సమీక్ష లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం..గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్ లో మార్పులు చేశారు.. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేసాం..నాలుగు నెలల్లో మాస్టర్ ప్లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నాం.22ఏ భూములు.. తాగు నీటి సమస్యలు..బీచ్ కారిడార్ సమస్యలు ఉన్నాయి.చాలా కాలంగా అనకాపల్లి.. గాజువాకలో భూ సమస్యలు ఉన్నాయి...సమస్యల పరిష్కారానికి మంత్రి నారాయణ అంగీకారం తెలిపారు.

## మరోసారి వంశీ కేసు వాయిదా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 26వరకు వాయిదా పడింది. గన్నవరం టీడీపీ కార్యాలయంలపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపు కేసుపై విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి వంశీ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇరువర్గాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఇప్పటికే మూడు దఫాలుగా వాదనలు వినిపించారు. ప్రధానంగా వంశీ తరవున న్యాయవాది వాదనలు వినిస్తూ.. ఈకేసులో వంశీని అన్యాయంగా ఇరికించారని, అనారోగ్య కారణాలతో ఆయన ఇబ్బంది పడుతున్నారని, అలాగే నెలరోజుల పైగా రిమాండ్ ఖైదీగా ఉన్న నేపథ్యంలో వంశీకి బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేసిన వ్యవహారంపై అనేక ఆధారాలు సేకరించారని, వంశీకి బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను బెదిరించడమో, భయపెట్టడమో చేస్తారని ప్రాసిక్యూషన్ వాదించారు. అలాగే విదేశాలకు కూడా వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో వంశీకి బెయిల్ పిటిషన్‌ను రద్దు చేయాలని వాదనలు వినిపించారు. నిన్న(గురువారం) బెయిల్ పిటిషన్‌కు సంబంధించి ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయాధికారి ఈరోజు విచారణను వాయిదా వేశారు. నేడు తీర్పు వస్తుందని భావించినప్పటికీ విచారణ్ను ఈనెల 26కు వాయిదా వేశారు న్యాయమూర్తి.



# ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని రద్దు చేసిన సీఎం

● తిరుపతిలోని భక్తుల నుంచి హర్షం ● హోటల్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళనలు ● స్పందించిన సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేసే ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు.

ఈ నిర్ణయంపై భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థలు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు ఈరోజు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళ్తున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు.

తిరుమల పర్యటన సందర్భంగా ఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమలలో హిందువులకే ఉద్యోగాలు : సీఎం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీటీడీ అధికారులను ఆదేశించారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. తిరుమలలో శ్రీవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో తిరుమలపై సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నికల వేళ చెప్పానని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ఆ మేరకు చర్యలు తీసుకున్నానని వివరించారు. అప్పట్లో ఏడు కొండలను ఆనుకుని ముంతాజ్ హోటల్కు అనుమతి ఇచ్చారని, ఆ హోటల్ కు 20ఎకరాలు కేటాయించారని విమర్శించారు.


దీనిపై తాము చర్యలు తీసుకున్నామని, మరో 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు భూ కేటాయింపులను కూడా రద్దు చేశామని తెలిపారు. ఏడు కొండలను ఆనుకుని వాణిజ్యపరమైన అంశాలకు అనుమతించేది లేదని ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటులేదని స్పష్టంగా చెప్పామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.


ఈ ఏడుకొండలు ఆయనకే స్వంతం..

తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. భక్తులకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదన్నారు. ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. ఏడు కొండలు వెంకటేశ్వరస్వామి సొంతమని స్పష్టం చేశారు. ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగరాదన్నారు.

రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు..

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆయా రాష్ట్రాల సీఎంలు కూడా ముందుకొస్తే త్వరితగతిన ఆలయ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. అంతేకాకుండా, ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్నచోట ఆలయాలు నిర్మిస్తామన్నారు. శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు.













అతి త్వరలో విజయవాడ, విశాఖ

# రెండు నగరాల్లో మెట్రో



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ ఏడున్నర నెలల పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అలాగే పరిశ్రమలు తీసుకువచ్చేందుకు, యువతకు ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించటంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం తో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గట్టిగా కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి పనుల పై విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారుల నియమాకం అంటే పొలిటికల్ ఉద్యోగాలు ఇచ్చేందుకు అన్నట్లుగా వుండేదన్నారు. ఎపి కి ఎఏరోస్పేస్, డిఫెన్స్ తో పాటు ఇతర పరిశ్రమలు తెచ్చేలా, హస్త కళలు ప్రోత్సహించేలా, డెయిరీ అభివృద్ధి కోసం ఇలా వివిధ రంగాలకు చెందిన బయోటెక్ సంస్థ కో ఫౌండర్ సుచిత్ర ఎల్ల, డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ ,రక్షణ రంగ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి, ఫోరెన్సిక్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ కెపిసి గాంధీ, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వంటి నిపుణులను ప్రభుత్వ సలహాదారులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎపి అభివృద్ధి ఈ నలుగురు సలహాలు సూచనలు ఎంతో అవసరమన్నారు.ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిల్ గేట్స్ ను కలిసి రాష్ట్రంలో విద్య, వైద్యం పారిశ్రామిక వంటి రంగాల్లో వారి కోరగా...బిల్ గేట్స్ రాష్ట్రానికి సహాయం అందించటానికి ముందువచ్చారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి పలుమార్లు రావటమే వల్ల విజయవాడకి ఫ్లై ఓవర్, అమరావతి రైల్వే లైన్ రావటం జరిగిందన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ కి నిధులు మంజూరుకి కూడా సీఎం చంద్రబాబు కృషి కారణమని తెలిపారు..పలుమార్లు కేంద్ర మంత్రుల దగ్గర కి వచ్చి ఎన్నో పథకాలకు సంబంధించిన నిధులు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్చలు జరిపారన్నారు.

వృద్ధుల కోసం టైం బ్యాంక్ ఇండియా

# వినూత్న సేవలు

## ఏపీలోను సేవలు అందించేందుకు కృషి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వయో వృద్ధుల కోసం టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినూత్న రీతిలో సేవలు అందిస్తున్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా 2019లో సిక్కింలో ఈ పద్ధతిని అమలు చేశారు. ప్రస్తుతం రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాల్లోను టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉచితంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంస్థ మన రాష్ట్రంలోను తమ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. రాజస్థాన్ కు చెందిన పి.సి.జైన్ బృందం రాష్ట్ర ప్రభుత్వంతో నేడు భేటీ అయ్యింది. రాష్ట్రాన్ని సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తున్న విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలన్న ఆకాంక్ష ఉందని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఏపీలోని వృద్ధులకు అండగా నిలిచేందుకు తమ సంస్థ అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో వృద్ధులకు చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతినిధులకు స్పష్టం చేసింది. వృద్ధులకు ఒంటరితనం తగ్గి సామాజిక అండ లభించాలన్న సీఎం గారి ఆలోచనలను టైం బ్యాంక్ ఇండియా ద్వారా నెరవేరుతుందని ఆకాంక్షించారు. వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుంది. ఈ క్రమంలో ఈ సంస్థ సహకారం అందిస్తుందని ముందుకు రావడం సంతోషకరం. ఇప్పటికే విశాఖను పైలట్ జిల్లాగా టైమ్స్ ఆఫ్ ఇండియా తమ సేవలు ప్రారంభించింది. అక్కడ పరిస్థితులు తదుపరి చర్యల మీద అవగాహనకు వచ్చిన తరువాత మరింత ముందుకు వెళ్లేందుకు ప్రణాళికను రచిస్తున్నారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండటం వలన వృద్ధులకు ఒంటరితనం ఉండేది కాదు. కానీ కాలక్రమేణా పరిస్థితులు మారిపోయి వారు ఒంటరిగా మారుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదావు 10.38 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉండగా.. 2047 నాటికి ఈ సంఖ్య 30 కోట్లకు చేరుకుంటుందని అంచనా. కాబట్టి భవిష్యత్ లో రాష్ట్రంలోని వృద్ధులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007, దత్తత, పోషణ చట్టం- 1956 ప్రకారం వృద్ధులకు అండగా నిలుస్తుంది. అంతే కాకుండా గిఫ్టీడ్ కింద ఆస్తులను రాసిచ్చాక.. తల్లిదండ్రుల సంరక్షణను విస్మరించి, వారి బాగోగులు చూడని బిడ్డల నుంచి ఆ ఆస్తులను తిరిగి పొందే హక్కు ఉందని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఆనందాయకంగా ఉన్నప్పుడే హ్యాపీ, హెల్తీ, వెల్తీ సాధ్యమవుందని సీఎం చంద్రబాబు ఆకాంక్ష. ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# మార్కెట్ లోకి కొత్త మద్యం బ్రాండ్లు



## క్వార్టర్పై రూ.10 నుంచి రూ.20 వరకు పెరిగే అవకాశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్కెట్ లోకి కొత్త మద్యం బ్రాండ్లు వచ్చేస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కీలక దశకు చేరింది. ఇందు కోసం దరఖాస్తులను ఆహ్వానించిన అధికారులు తాజాగా గడువు పొడిగించారు. ఇప్పటికే మద్యం ధరల పెంపు ప్రతిపాద నలను ప్రభుత్వానికి సమర్పించిన అధికారులు.. ఏప్రిల్ తొలి వారంలో కొత్త బ్రాండ్ల మద్యం ను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే మద్యం ధరల పైన ఒక అంచనా కు వచ్చినట్లు తెలుస్తోంది. తాజా నిర్ణయంతో తెలంగాణ ప్రభుత్వం మద్యం ధరల పెంపు పైన అధికారుల ప్రతిపాదనల పైన తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదే సమయంలో నూతన మద్యం బ్రాండ్ల కు సంబంధించిన దరఖాస్తులను సమర్పించేందుకు మార్చి 15 వరకు గడువు ఇవ్వగా.. తాజాగా గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగి స్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీరు కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరువుకునేందుకు వీలుగా.. టీజీబీసీఎల్కు 39 కంపెనీలు దరఖాస్తులు చేసుకున్నాయి.

టీజీబీసీఎల్లో రిజిస్టర్ కాని కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరువు న్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరువుతున్నట్లుగా.. మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవనే నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తుతో జత పరచాలని టీజీబీసీఎల్ స్పష్టం చేసింది. కొత్త బ్రాండ్ల అమ్మకాలతో టీజీబీసీఎల్ కోరిన విధంగా సర్టిఫికెట్లను జతచేయడానికి సమయం పడుతుండటంతో.. దరఖాస్తు లకు గడువు పెంచాలనే అభ్యర్ధనలు వచ్చాయి. దీంతో, కంపెనీల అభ్యర్ధన మేరకు ఈ గడువును పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక.. తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో గతంలో ఏపీ వాసులు ప్రముఖ బ్రాండెడ్ మద్యం కొనుగోలు చేసేవారు.

తాజాగా ఏపీలో రూ 99 కే మద్యం అందుబాటులో కి రావటంతో ఈ తరహా అమ్మకాలు తగ్గిపోయాయి. ఏపీతో పాటుగా పలు రాష్ట్రాల్లో రూ 99 కే మద్యం అందుబాటులోకి రావటంతో పెరిగిన అమ్మకాలు.. ఆదాయం పైన తెలంగాణ ఎక్సైజ్ శాఖలోనూ చర్చ జరుగుతోంది. ఈ సమయంలోనే మద్యం ధరల పెంపు కోసం అధికారులు ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూస్తున్నారు. కొత్త బ్రాండ్లు అందుబాటులోకి వచ్చిన తరువాత కొత్త ధరల తో అమ్మకాలు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

ధరల పై కసరత్తు ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో తగ్గిన అమ్మకాల కారణంగా రాష్ట్ర మద్యం ఆదాయం దాదావు రూ 1000 కోట్ల మేర తగ్గినట్లు చెబుతున్నారు. ఇక, తెలంగాణ కంటే ఏపీ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రాయల్ చాలెంజ్ క్వార్టర్ రూ.210, ఫుల్ బాటిల్ రూ.840 ఉంటే, ఏపీలో క్వార్టర్ రూ.230, ఫుల్ బాటిల్ రూ.920గా ఉంది. క్వార్టర్పై రూ.20, ఫుల్ బాటిల్పై రూ.80 అదనవు ధర ఉంది. త్వరలోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. క్వార్టర్పై రూ.20, బీరుపై రూ.10 ధర పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏ బ్రాండ్ మద్యం ధర ఏ మేర పెంచాలనే అంశం పైన వివరాలు సమర్పించారు. ఈ ధరల విషయంలో ప్రభుత్వం ఏ మేర పెంచేందుకు అనుమతి ఇస్తుందనేది స్పష్టత రావాల్సి ఉంది.

# ఉద్యోగుల బకాయిలు చెల్లింపులపై సీఎంకు ధన్యవాదాలు -ఎన్ జి. ఓ నేతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ మరియు పెన్షనర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల చెల్లింవుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిన తక్షణమే స్పందించి రూ.6,200 కోట్లు నిధులను విడుదల చేయడానికి ఆదేశాలు ఇచ్చి నేడు చెల్లింవులను జరువుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్కి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్కి ఇతర ఉన్నత అధికారులకు ఉద్యోగులు, ఉపాధ్యాయ పెన్షనర్ల పక్షాన ఏపిఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ ప్రత్యేక దన్యవాదాలు తెలువుతున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ్యుల సమస్యలపై దృష్టి సారించి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పిఆర్సి చైర్మన్ నియమించాలని, పెండింగ్ లో ఉన్న డిఏలను మంజూరు చేయాలని గురువారం ఏపి జెఏసి నేతలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఉద్యోగులకు చెల్లించాల్సిన సుమారు 25 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేసి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు.



కూటమి ప్రభుత్వం ఏర్పడినాక ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల మీద అవగాహనతో కొంత కాలం ఓపిక పట్టడం జరిగిందన్నారు. ఉద్యోగుల పడుతున్న ఇబ్బందులను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి బకాయిలను చెల్లించడం ద్వారా సమస్యలను పరిష్కరించాలని జెఏసి నేతలు కోరడం జరిగిందన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ

● 100 బృందాలతో తనిఖీలు ● మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై దాడులు ● ఆకే రవి కృష్ణ, ఐజీ, ఈగల్ విభాగాధిపతి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నిర్ధేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, స్థానిక పోలీసు లు, డ్రగ్స్ డిపార్ట్ మెంట్ ల ఆధ్వర్యంలో టీమ్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షావులు, మెడికల్ ఏజెన్సీల పై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఐజీ ఆకే రవి కృష్ణ, తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ఆదేశాలతో, హోం మంత్రి వంగలపూడి అనిత సూచనలకు అనుగుణంగా ఆపరేషన్ గరుడ ను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర డిజిపి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గుణదలలో మందుల షావు వద్ద పాత్రికేయులతో ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ ఈ తనిఖీలకు ఆపరేషన్ గరుడ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ ను నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ గరుడ



లో భాగంగా శుక్రవారం ఉదయం గుణదలలో గల ముందుల షావులో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మెడికల్ షాప్స్ లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని అటువంటి మందుల అమ్మకం జరుగుతుందేమో పరిశీలిస్తున్నామన్నారు. ్ౖరా వంటి కొన్ని మత్తు ఇచ్చే టాబ్లెట్స్ ఇంజక్షన్స్ ను కొనుగోలు చేసి యువత బానిసలుగా మారుతున్నారు.. గంజాయిని కట్టడి చేస్తున్న నేపథ్యంలో యువత ఈవిధమైన నిబంధనలకు విరుద్ధంగా మందులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతంలో కంటే కట్టుదిట్టంగా ఎన్ డి పి ఎస్ యాక్ట్ ను అమలు చేస్తామన్నారు. యువత ఇలాంటి మత్తు టాబ్లెట్ లకు బానిసలు కాకుండా ఉండాలని వారికి పిలువునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు జరిపి ఇటువంటి అమ్మకాలు జరువుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ తెలిపారు. డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షావులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మందులకు సరిగా బిల్లులు ఇవ్వని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షావులో విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్మే మెడికల్ షావులపై చర్యలు తీసుకుంటామన్నారు.


ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్గా పిలిచేవారు)
రిజిస్టర్డు కార్యాలయం: ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సిఎస్టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, శాంతాక్రుజ్ (ఈస్ట్), ముంబయి-400 098.
CIN No.: L67120MH2008PLC181833
బ్రాంచ్ ఆఫీస్: హైదరాబాద్

L&T Finance

డిమాండ్ నోటీసు

**ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణంలోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 అమలు కింద (ఇకపై చట్టంగా ప్రస్తావించడం జరుగుతుంది).**

మీ రుణం సొమ్ము యొక్క అసలు వాయిదాలను మరియు వడ్డీని చెల్లించడంలో మీరు విఫలమయ్యారు కాబట్టి, మరియు సదరు బకాయిలను చెల్లించడంలో మీరు విఫలమయ్యారు మరియు నిర్లక్ష్యం వహించారు కాబట్టి మీ అందరికీ (రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లు) సెక్షన్ 13(2) కింద ఎక్నాలెడ్జ్మెంట్తో కూడిన రిజిస్టరు పోస్టు ద్వారా మీకు మేము డిమాండ్ నోటీసు జారీచేశాము. ఫలితంగా, రుణం సొమ్మును రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆస్తి వర్గీకరణకు సంబంధించిన ఆదేశాలకు అనుగుణంగా ఖాతా పుస్తకాల్లో నిరర్ధక ఆస్తిగా (ఎన్పిఏ) రుణ ఖాతాను వర్గీకరించడమైనది. నోటీసు "డెలివర్కాకుండా" తిరిగొచ్చింది కాబట్టి, చట్టంలోని 13(2) సెక్షన్ కింద మీకు ఈ నోటీసు జారీచేస్తున్నాము మరియు ఈ కింద జతచేసిన నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఎల్&టి ఫైనాన్షియల్ సర్వీసెస్కి (పూర్వం, ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్) ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేదీ నుంచి 60 రోజుల లోపు, డిమాండ్ నోటీసు నుంచి చెల్లింపు లేదా రియలైజేషన్ చేసే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో తిరిగి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము. ఈ నోటీసు నిబంధనల కింద మీ బాధ్యతలను నిర్వర్తించకపోతే, చట్టంలోని సెక్షన్ 13(4) లేదా సెక్షన్ 14 కింద సంక్రమించిన హక్కులు అన్నిటినీ లేదా వేటినైనా మేము వినియోగించుకుంటాము. "చట్టం కింద మరియు/లేదా ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ఏదైనా చట్టం కింద లభించే హక్కులు వేటికీ భంగం కలగకుండా ఈ చర్య తీసుకుంటాము."

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత/ల మరియు సహ-రుణగ్రహీత/ల పేరు | డిమాండ్ నోటీసు తేదీ / ఎన్పిఏ తేదీ / చెల్లించవలసివున్న సొమ్ము: ఎన్పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ / ఎన్పిఏ తేదీ / చెల్లించవలసివున్న సొమ్ము: చెల్లించవలసిన మొత్తం (₹) | స్థిరాస్తి వర్ణన (తనఖా పెట్టినది) |
|---|---|---|---|---|
| H17500280821032216, H01370190821030953, H01370190821023326, H01370190821114949 | 1. విజయ కుమార్ ఎమ్ ఋణగ్రహీత మరియు ఉప-ఋణగ్రహీతగా<br>2. రమేష్ మిక్కిలి ఎమ్. ఋణగ్రహీత మరియు ఉప-ఋణగ్రహీతగా<br>3. బాల కోటయ్య మిక్కిలి ఉప-ఋణగ్రహీతగా | డిమాండ్ నోటీస్ తేది 10-03-2025<br>ఎన్పిఏ తేది - 31-01-2025 | రూ.88,71,371.08/ (రూపాయలు ఎనభైఎనిమిది లక్షల, డెబ్బైఒక్క వేల, మూడు వందల డెబ్బైఒకటి మరియు పైసలు ఎనిమిది) తేది 04-03-2025 నాటిది రమేష్ | షెడ్యూలు -1<br>**1వ అంశం**<br>గ్రామకంఠం, హరిజనవాడ, గొల్లపల్లి, ఇబ్రహీంపట్నం, సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, 521225 వద్ద 106.25 చ.గ. (88.33 చ.మీ.) స్థలం, దీనితో పాటు డోర్ నం. 9-86, అసెస్ట్ నం. 6941, దీని సరిహద్దులు<br>సరిహద్దులు: తూర్పు - మోరా భూషణం గారి స్థలం; పశ్చిమం - కంచెర్ల వెంకయ్య గారి స్థలం; ఉత్తరం - బజార్; దక్షిణం - మోరా భూషణం గారి స్థలం<br>**2వ అంశం -**<br>గ్రామకంఠం, హరిజనవాడ, గొల్లపల్లి, ఇబ్రహీంపట్నం, సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, 521225 వద్ద 50 చ.గ. (41.83 చ.మీ.), స్థలం, దీని సరిహద్దులు<br>సరిహద్దులు: తూర్పు - మండా లక్ష్మి గారి స్థలం; పశ్చిమం - మిక్కిలి విజయకుమారి గారి స్థలం; ఉత్తరం - బజార్; దక్షిణం - కంచెర్ల కోటేశ్వరరావు గారి స్థలం<br>(డోర్ నం. 9-86, అసెస్ట్ నం. 6941 తోపాటుగా) |

తేదీ: 22.03.2025
స్థలం: విజయవాడ

సంతకంచేసినవారు
అధీకృత అధికారి
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ కోసం

సూర్య
విజయవాడ
శనివారం
22 మార్చి 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## మావోయిస్టుల శకం ఇక ముగిసిపోయినట్టేనా?

2026 మార్చ్ కల్లా దేశంలో మావోయిస్టుల జాడే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' ను ప్రవేశపెట్టింది. పోయిన సంవత్సరం నుండి ఈ ఆపరేషన్ జోరుగా సాగుతుంది.మూడు దశాబ్దాల ముందు వరకు దాదాపుగా పద్నాలుగు రాష్ట్రాల్లో బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు కేవలం ఛత్తీస్ గడ్ కే పరిమితం అయ్యారు. ఇక ఈ సంవత్సరం లెక్కలు చూసుకుంటూ జనవరిలో 48 మంది, ఫిబ్రవరిలో 40 మంది, ఇక తాజాగా మార్చ్ 20 న జరిగిన ఎన్ కౌంటర్లలో 30 మంది, అంతకుముందు ఇద్దరుబీ మొత్తం మీద కేవలం ఈ 2025 లో ఇప్పటివరకు ఎన్ కౌంటర్లలో మరణించిన మావోయిస్టుల లెక్క ఇది. ఫిబ్రవరి 9 న జరిగిన ఎన్ కౌంటర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్ను "పెద్ద విజయం"గా అభివర్ణించారు.

భారత ప్రభుత్వం మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనుకోవడానికి ప్రధాన కారణం దేశంలోని అంతర్గత భద్రతను దెబ్బతీసే విధంగా వారి కార్యకలాపాలు సాగడం. మావోయిస్టులు లేదా నక్సలైట్లు "భూమిపై సాయుధ విప్లవం" అనే సిద్ధాంతాన్ని నమ్మి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ, దేశ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారుతున్నారు. మావోయిస్టులు భారతదేశంలోని కేంద్రభాగాలు, ముఖ్యంగా ఛత్తీస్గఢ్, జార ండ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భద్రతా దళాలపై దాడులు చేస్తుంటారు. ప్రజలు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఎన్కౌంటర్లు, పేలుళ్లు, దాడులు నిర్వహిస్తారు. మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయి. రహదారులు, విద్యుత్ సరఫరా, దవాఖానాలు లాంటి ప్రాథమిక సదుపాయాలు అందని పరిస్థితి ఏర్పడింది. వారు స్కూల్స్, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ భవనాలను పేల్చివేయడం ద్వారా ప్రజలకు నష్టం కలిగిస్తున్నారు.నిరుద్యోగ యువతను కూడా వారి మార్గంలో ఈ మావోయిస్టులు నడిపించే అవకాశం ఉంది. పేద ఆదివాసీ యువతకు తప్పుడు ప్రచారం చేసి వారిని తుపాకీ పట్టించడమే మావోయిస్టుల ప్రధాన వ్యూహం. వారి సమూహంలో చేరిన యువత చదువు, ఉద్యోగం వదిలేసి హింసాత్మక మార్గంలో జీవితం నడిపించుకోవాల్సి వస్తుంది. మావోయిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీగా గనులు, ప్రాజెక్టులు, రైల్వే మార్గాలను ధ్వంసం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లుతోంది.

ఆపరేషన్ కాగర్' అనేది కేంద్ర ప్రభుత్వం మరియు భద్రతా దళాలు మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో, ముఖ్యంగా ఛత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో, మావోయిస్టు కార్యకలాపాలను అణచివేయడానికి కేంద్రం చేపట్టిన విస్తృత స్థాయి ఆపరేషన్. ఈ ఆపరేషన్లో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి ఎఫ్), రాష్ట్ర పోలీస్ బలగాలు, ఇతర భద్రతా దళాలు కలిసి పనిచేస్తున్నాయి. మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ భద్రతా దళాలను ఏర్పాటు చేయడంబీమావోయిస్టు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం లేదా నిర్వీర్యం చేయడం, మావోయిస్టుల ద్వారా నియంత్రించబడుతున్న ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా స్థానిక ప్రజల విశ్వాసాన్ని పొందడం అన్నవి 'ఆపరేషన్ కాగర్' ప్రధాన లక్ష్యాలు. ఈ ఆపరేషన్లో భాగంగా, భద్రతా దళాలు మావోయిస్టుల ప్రభావం ఉన్న అటవీ ప్రాంతాలలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా, అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వివరాలను సేకరిస్తున్నారు. ఉదాహరణకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులు బంద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండి, సరిహద్దు గ్రామాలలో కూంబింగ్ నిర్వహించాయి. భద్రతా దళాలు, ప్రభుత్వం ఈ ఆపరేషన్ను మావోయిస్టు ప్రభావాన్ని తగ్గించడంలో కీలకంగా భావిస్తున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ ఆపరేషన్లో భాగంగా చేపట్టి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఆపరేషన్ కాగర్' వల్ల దేశ భద్రత మెరుగవుతుంది. దేశంలోని భద్రతా దళాలు మావోయిస్టుల బెదిరింపులు లేకుండా మరింత సమర్థంగా పనిచేయగలవు. ప్రాంతాల్లో శాంతి, సుస్థిరత ఏర్పడుతుంది.అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. రహదారులు, ఆసుపత్రులు, స్కూళ్లు, ఇతర ప్రభుత్వ ప్రాజెక్టులు నిరాటంకంగా నిర్మించబడతాయి. స్థానిక ఆదివాసీలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మావోయిస్టుల ప్రభావం వల్ల కొన్ని గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు అందకపోవడం వంటి సమస్యలు ఉండేవి. మావోయిస్టుల నిర్మూలన తర్వాత ప్రభుత్వ పథకాలు సరిగ్గా అమలవుతాయి. విదేశీ, దేశీయ పెట్టుబడిదారులు భయపడకుండా మావోయిస్టు ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టగలరు. కొత్త కంపెనీలు వస్తే ఉద్యోగాలు పెరుగు తాయి, ఆదాయ వనరులు మెరుగవుతాయి.

మావోయిస్టులు ఆదివాసీల సమస్యలను ప్రస్తావిస్తూ "సామాజిక సమానత్వం లేకపోవడం", "భూమి హక్కుల కోసం పోరాటం" వంటి నినాదాలతో ముందుకు వచ్చారు. వారి నిర్మూలనతో ఈ సమస్యలు పూర్తిగా తీరిపోతాయని చెప్పలేము. ప్రభుత్వం నిజమైన పరిష్కారాలు అందించాల్సి ఉంటుంది. మావోయిస్టు ప్రభావం ఉన్న గ్రామాల్లో భద్రతా దళాలు కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించడం వల్ల అమాయక ప్రజలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు మావోయిస్టుల ప్రక్షాళనలో ఉన్న గిరిజనులు కొత్త జీవనోపాధి దొరకక ఇబ్బంది పడవచ్చు. మావోయిస్టులను అణిచివేసే ప్రయత్నంలో హింసాత్మక చర్యలు మరింత ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. ఇది కొన్నిసార్లు భద్రతా దళాల మరియు మావోయిస్టుల మధ్య మరిన్ని ఎన్కౌంటర్లకు దారి తీస్తుంది.

భారత ప్రభుత్వం మావోయిస్టుల వల్ల సమాజానికి మరియు దేశానికి జరిగే హానిని అరికట్టడానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటి జోరుతో సాగితే త్వరలోనే మావోయిస్టుల జాడలు కనిపించకుండా పోయినా ఆశ్చర్యం లేదు. వారి హింసాత్మక మార్గాన్ని అణచివేయడం తప్పనిసరి అయినప్పటికీ, ఆదివాసీల అసలు సమస్యలను పరిష్కరించకుండా కేవలం హింసాత్మకంగా అణచివేయడం సరైన పరిష్కారం కాదు.మావోయిస్టుల నిర్మూలన పక్కనే, ఆ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగంగా అమలు చేసి, ప్రజలకు సరైన అవగాహన కల్పించడమే దీర్ఘకాలిక పరిష్కారం.

# క్రికెట్ ను మార్చిన ఐపీఎల్

■ మెగావేలంలో అమ్ముడు పోయిన ఆటగాళ్లు ■ ఐపిఎల్ కప్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఫ్రాంచైజ్ లు
■ ఎంత ఖర్చుకైనా వెనుకాడని తీరు సుస్పష్టం ■ గెలుపు ధీమాలో ఎవరికి వారే అనే పంథా
■ మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్లు క్రీడాభిమానులకు కనుల పంట




తేజస్వి
హైదరాబాద్

ఈ రోజు (మార్చ్ 22)న ప్రారంభం కానున్న ఐపి ఎల్ కోసం దేశం అంతా ఆసక్తితో ఎదురుచూస్తుంది. ప్రారంభ మ్యాచ్ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో జరుగుతుంది. ఈ సీజన్లో 10 జట్లు పాల్గొంటున్నాయి. ఈ సారి ఫ్రాంచైజ్ లు ఐపిఎల్ మెగావేలంలో భారీగా ఖర్చు పెట్టి మరి కెప్టెన్ లను దక్కించుకున్నాయి. ఇక జట్టుల కెప్టెన్ ల వివరాల్లోకి వెళ్తే, కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) – అజింక్య రహానే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) – రజత్ పటిదార్,ముంబై ఇండియన్స్ (ఎంఐ) – రోహిత్ శర్మ, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) – మహేంద్ర సింగ్ ధోనీ, సన్రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్హెచ్) – కేన్ విలియమ్సన్, రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) – సంజు సామ్సన్, పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) – శ్రేయాస్ అయ్యర్, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) – రిషభ్ పంత్, గుజరాత్ టైటాన్స్ (జీటీ) – జోస్ బట్లర్, ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) – అక్షర్ పటేల్ లు కెప్టెన్ లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్ మార్చి 22 నుం డి మే 25 వరకు కొనసాగుతుంది, మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్లు నిర్వహించబడతాయి. ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో జరుగుతుంది. హైదరాబాద్లో ని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో మే 20 మరియు 21 తేదీల్లో క్వాలిఫయర్ 1 మరియు ఎలిమినేటర్ మ్యాచ్లు నిర్వహించ బడ తాయి. ఈ సీజన్లో గువాహటి, ధర్మశాల వంటి కొత్త వేదికలు కూడా చేరాయి, రాజస్థాన్ రాయల్స్ ,పంజాబ్ కింగ్స్ తమ కొన్ని హోం మ్యాచ్లను ఇక్కడ నిర్వహించనున్నాయి. మొత్తం 10 జట్లు 14 మ్యాచ్లు ఆడతాయి, అందులో 7 హోం మరియు 7 అవే మ్యాచ్లు ఉంటాయి. గ్రూప్ దశలో టాప్ 4 జట్లు ప్లేఆఫ్స్కు అర్హత సాధిస్తాయి.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2008లో ప్రారంభమైంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ( బిసిసి ఐ ) ఐపీఎల్ను స్థాపించింది, ముఖ్యంగా లలిత్ మోదీ ఈ లీగ్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించాడు. ఐపీఎల్ను ప్రారంభించడానికి ప్రధాన కారణం క్రికెట్కు గ్లామర్, వినోదం, వ్యాపార విలువను జోడించడం. 2007లో టీ20 వరల్డ్ కప్లో భారత జట్టు విజయం సాధించడంతో టీ20 క్రికెట్పై ఆసక్తి పెరిగింది. దానికి తోడు, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లీగ్లను అనుసరించి భారతదేశంలో ఒక టీ20 లీగ్ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. బి సి సి ఐ ప్రకటించిన వెంటనే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆటగాళ్లు, బిజినెస్ టైకూన్స్, బాలీవుడ్ స్టార్స్ ఐపీఎల్లో భాగం అయ్యారు.

2008లో ఐపీఎల్ తొలి సీజన్ ఏప్రిల్ 18న ప్రారంభమైంది. మొత్తం 8 జట్లు ఈ టోర్నమెంట్లో పోటీపడ్డాయి: చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ డేర్డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్), కోల్కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డెక్కన్ చార్జర్స్ (ప్రస్తుత సన్రైజర్స్ హైదరాబాద్), కింగ్స్ XI పంజాబ్ (ప్రస్తుత పంజాబ్ కింగ్స్). రాజస్థాన్ రాయల్స్, షేన్ వార్న్ నాయకత్వంలో, మొదటి ఐపీఎల్ ఛాంపియన్గా నిలిచింది. 2009 లో ఐపీఎల్ దక్షిణాఫ్రికాకు మారింది. 2009లో భారత దేశంలో జరిగిన సాధారణ ఎన్నికల కారణంగా, ఐపీఎల్ దక్షిణాఫ్రికాలో నిర్వహించారు. డెక్కన్ చార్జర్స్, ఆదం గిల్క్రిస్ట్ కెప్టెన్సీలో విజేతగా నిలిచింది.

2010 లో చెన్నై సూపర్ కింగ్స్ తొలి టైటిల్ దక్కింది. మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ తొలిసారి ఛాంపియన్గా నిలిచింది.ఈ ఏడాదిలోనే ఛాంపియన్స్ లీగ్ టీ20లో సి ఎస్ కె విజయం సాధించింది.2011 లో పుణె వారియర్స్ ఇండియా ,కోచి టస్కర్స్ కేరళ, ఐపీఎల్లో కొత్తగా చేరాయి. ఈ ఏడాది నుండి ఐపీఎల్ను 10 జట్లు ఆడాయి. సి ఎస్ కె మళ్లీ టైటిల్ గెలుచుకుంది .20 12 లో గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని కోల్కతా నైట్ రైడర్స్ (కేకే ఆర్ ) ఐపీఎల్లో మొదటి టైటిల్ను గెలుచుకుంది.

2013 లో ఐపీఎల్లో స్పాట్ ఫిక్సింగ్ స్కాండల్ బయటపడింది. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్కు అవినీతి ఆరోపణలు వచ్చాయి. ముంబై ఇండియన్స్ తొలిసారి టైటిల్ గెలుచుకుంది. భారత ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2014 తొలిభాగం యూఏఈలో జరిగింది. ఈ ఏడాది మళ్లీ కేకే ఆర్ విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్పై స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో రెండేళ్ల నిషేధం విధించారు. 2015 లో ముంబై ఇండియన్స్ మళ్లీ టైటిల్ గెలుచుకుంది.2016 లో పూణే సూపర్ జయంట్స్,గుజరాత్ లయన్స్ కొత్తగా చేరాయి.ఇందులో సన్రైజర్స్ హైదరాబాద్ తొలిసారి ఐపీఎల్ గెలిచింది. 2017 లో ముంబై ఇండియన్స్ మూడోసారి టైటిల్ గెలిచింది.2018 లో చెన్నై సూపర్ కింగ్స్ రెండు సంవత్సరాల నిషేధం తర్వాత తిరిగి వచ్చి ఐపీఎల్ గెలిచింది.2019 లో చెన్నై సూపర్ కింగ్స్ రెండు సంవత్సరాల నిషేధం తర్వాత తిరిగి వచ్చి ఐపీఎల్ గెలిచింది.2020 లో కోవిడ్–19 కారణంగా యు ఏ ఈ లో నిర్వహించారు. ముంబై ఇండియన్స్ ఐదో టైటిల్ గెలుచుకుంది. కోవిడ్ కారణంగా ఐపి ఎల్ 2021ను రెండు విడతలుగా నిర్వహించారు.సి ఎస్ కె మళ్లీ విజయం సాధించింది.2022 లో కొత్తగా వచ్చిన గుజరాత్ టైటాన్స్ మొదటి సీజన్లోనే టైటిల్ గెలుచుకుంది. 2023 లో ధోనీ నాయకత్వంలోని సి ఎస్ కె ఐదోసారి టైటిల్ గెలుచుకుంది.20 24 లో కోల్కతా నైట్ రైడర్స్ గెలిచింది.

ఈ క్రమంలో ఈ ఐపిఎల్ 2025 పై అంచనాలు కూడా పెరిగాయి. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన టీ20 లీగ్గా ఐపీఎల్ నిలిచింది. ప్రతీ సంవత్సరం వేలంలో భారీ ధరలకు ఆటగాళ్ల ను కొనుగోలు చేస్తున్నారు. టీమ్స్ లో గ్లోబల్ క్రికెటర్లతో పాటు యువ భారతీయ ఆటగాళ్లకు అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది వీక్షకులు ఉంటారు. 2008లో ప్రారంభమైన ఐపీఎల్, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ను పూర్తిగా మార్చేసింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు, అద్భుత ఆటగాళ్లు, ఆఖరి బంతి వరకూ ఉత్కంఠగా సాగే మ్యాచ్లు ఈ లీగ్కు అసలైన ఆకర్షణ. 2025 ఐపీఎల్ లో ఎవరూ రికార్డులు సృష్టిస్తారో వేచి చూడాల్సిందే.

# నేర - ధన రాజకీయాలకు అడ్డు కట్ట పడేదెప్పటికి?

■ ఎన్నికలలో ధన ప్రవాహాన్ని నిలువరించాల్సిన వారే ప్రోత్సహిస్తున్నారు ■ దీంతో రాజకీయాలు కొందరి చేతుల్లో బంధీగా మారుతున్న వైనం ■ నేరస్తులతో కలగలసి ప్రజాస్వామ్య వ్యవస్థనే పడగొడుతున్నాయి
■ దేశ వ్యాప్తంగా 4,123 మంది శాసన సభ్యులలో 45 శాతం పై క్రిమినల్ కేసులు
■ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక వాస్తవిక పరిస్థితికి అద్దం

జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి.

ఎన్నికలు – ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం 28 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత అసెంబ్లీలలోని 4,123 మంది శాసన సభ్యుల లో 4,092 మంది శాసన సభ్యుల అఫిడవిట్లను పరిశీలించి అనేక విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ రిపోర్ట్ ప్రకారం మొత్తం శాసన సభ్యులలో 45 శాతం అంటే 1,861 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఏకంగా 45 శాతం మంది నేర చరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా ఆంతిమంగా 'ప్రజాస్వామ్య పరాభావాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది' అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ విధంగా 45 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయిననూ వారు నిస్సిగ్గుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు.

అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికని రాష్ట్రాల పరిశీలిస్తే సాధారణ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు 70 శాతం నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 174 మంది శాసన సభ్యులలో మొత్తం 138 మంది క్రిమి నల్ కేసులను ఎదుర్కొంటున్నారు అని చాలా స్పష్టంగా అవగతమవుతుంది. కేరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం, బీహార్ లో 66 శాతం, మహారాష్ట్రలో 65 శాతం, తమిళనాడులో 59 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ( 56 శాతం) అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (50 శాతం), బీహార్ (49 శాతం), ఒడిషా (45 శాతం), జారండ్ (45 శాతం) మరియు మహారాష్ట్ర (41 శాతం) తదితర రాష్ట్రాలు ఉండడాన్ని గమనించవచ్చు.




ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీలో అత్యధికంగా ఉండడాన్ని గమనించవచ్చు. ఆ పార్టీకి చెందిన 134 మంది శాసన సభ్యులలో 115 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు కావడం తద్వారా క్రిమినల్ కేసులలో దేశంలోనే తెలుగుదేశం పార్టీ 86 శాతంతో టాప్లో ఉండడమే కాకుండా 61 శాతం (82 మంది) శాసన సభ్యులు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటుందడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు.

ఇక మిగతా ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే ద్రవిడ మున్నేట్ర కజగం శాసన సభ్యులలో 74 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ శాసన సభ్యులలో 62 శాతం మంది శాసన సభ్యులు, ఆప్ శాసన సభ్యులలో 56 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులలో 52 శాతం మంది శాసన సభ్యులు, తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 41 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె.పి.కి చెందిన శాసన సభ్యులలో 39 శాతం మంది శాసన సభ్యులు ఆయా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

అలాగే ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి చెందిన శాసన సభ్యులలో 31 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీకి చెందిన 44 శాతం మంది శాసన సభ్యులు, ఆప్కి చెందిన శాసన సభ్యులలో 28 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్కు చెందిన 30 శాతం శాసన సభ్యులు, పశ్చిమ బెంగాల్ను పాలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 34 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె. పి. కి చెందిన శాసన సభ్యులలో 26 శాతం మంది శాసన సభ్యులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ రకంగా ఆయా జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలకు చెందిన శాసన సభ్యులు క్రిమినల్ కేసులు మరియు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.

అదేవిధంగా దేశవ్యాప్తంగా 54 మంది శాసన సభ్యులు హత్యా నేరాలను ఎదుర్కొంటుండగా 226 మంది శాసన సభ్యులు హత్యాయత్నానికి పాల్పడ్డ నేరాలను ఎదుర్కొంటున్నారు. అలాగే 127 మంది శాసన సభ్యులపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉండగా వారిలో 13 మంది శాసన సభ్యులపై అత్యాచారం అభియోగాలు మోపబడి ఉండడం గమనార్హం. మహిళలపై నేరాలకు పాల్పడిన అత్యాచార నిందితులు శాసనసభ సభ్యులుగా కొనసాగుతూ ఉండడం ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చయగా నిలుస్తుంది. ఈ రకంగా ప్రజాప్రతినిధులు ఆయా క్రిమినల్ కేసులు మరియు తీవ్రమైన నేరారోపణలతో పాటు హత్యా నేరాలలోనూ ఆరితేరడం సిగ్గుచేటు.

అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో సగటున శాసన సభ్యుల ఆస్తుల విలువ రూ.17.92 కోట్లు కాగా కేవలం నేరారోపణలు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల సగటు ఆస్తులు రూ.20.97 కోట్లుగా ఉండడాన్ని కూడా ఈ ఎ.డి.ఆర్ నివేదిక చాలా స్పష్టంగా వెలుగులోకి తీసుకురావడాన్ని సైతం గమనించవచ్చు. మొత్తంగా ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక అనేక నేరమయ నీచ రాజకీయాలను బహిర్గతపరిచింది. నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడు విచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానం కల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి.

నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కివేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్మును దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారత దేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలు అన్ని కూడా నేర మరియు ధన రాజకీయాలలో పాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈరోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటన లు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలిచాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం' తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

# టిటిడి పై తెలంగాణ సీఎం వ్యాఖ్యలు సరికాదు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం పై చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రేరేపించబడినవి. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడానికి, హిందూ మనోభావాలను కలుషితం చేయడానికి జరుగుతున్న ఈ ప్రయత్నం పూర్తిగా తప్పుడు సమాచారం ఆధారంగా సాగుతోంది. టీటీడీ భక్తులకు అందిస్తున్న సేవలను తుంచిపెట్టి, అవాస్తవ ప్రచారం చేయాలనే ఉద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మధ్య ఎటువంటి ప్రాంతీయ భేదాభిప్రాయాలకు ఆస్కారం లేకుండా సేవలను అందిస్తోంది. భక్తుల కోసం పరిపూర్ణ నిబద్ధతతో పని చేసే ఈ సంస్థ, రాష్ట్రాల మధ్య తారతమ్యాన్ని కట్టిపెట్టే ప్రసక్తే లేదు.

ప్రత్యేక ప్రవేశ దర్శనం (₹300 టికెట్లు) మరియు విఐపీ దర్శనాలను పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్ ద్వారా అందిస్తున్న నేపథ్యంలో, ఎవరైనా సమాన హక్కులతో స్వామివారి దర్శనం పొందవచ్చు. వేలాది మంది తెలంగాణ భక్తులు ప్రతిరోజూ స్వయంగా టికెట్లు బుక్ చేసుకుని దర్శనం చేసుకుంటున్నారు.

ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు విఐపి బ్రేక్ దర్శనానికి మాత్రమే పరిగణనలోకి తీసుకోబడతాయి. వీటికి కూడ పరిమితి ఉండడంతో, ప్రతి సిఫారసును మంజూరు చేయడం సాధ్యపడదు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను టీటీడీ తిరస్కరించిందన్న ఆరోపణ పూర్తిగా అవాస్తవం. మార్చి 24, 2025 నుంచి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసులను పరిగణనలోకి తీసుకుంటామని టీటీడీ ఇప్పటికే స్పష్టంగా తెలిపింది. అయినప్పటికీ, రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ వ్యవహారాన్ని ఆందోళనపరిచేలా చూపించే ప్రయత్నం జరుగుతోంది.

తిరుమల తిరుపతి దేవస్థానం ఏపీ ప్రభుత్వానికి చెందినదన్న ప్రచారం అసత్యం. టీటీడీ హిందూ ధార్మిక సంస్థగా మాత్రమే పనిచేస్తుంది. పాలకమండలి తీసుకునే ప్రతి నిర్ణయం భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జరుగుతుంది. ఏ రాష్ట్రానికీ ప్రాధాన్యత ఇవ్వకుండా, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా, నిష్పాక్షికంగా భక్తులకు సేవలందించడం దీని ధర్మం. తెలంగాణ భక్తులను చిన్నచూపు చూస్తున్నారన్న విమర్శలు పూర్తిగా నిరాధారమైనవి.

ఎందుకంటే తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల భక్తులు ఒకే విధంగా సేవలను పొందుతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదు.

రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక మాత్రమే ఈ విమర్శలు రావడం అనుమానాస్పదంగా ఉంది. తిరుమలపై తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్న ఈ ప్రయత్నం తగదు. టీటీడీ భక్తులకు ఎప్పుడూ నిష్పాక్షికమైన సేవలను అందిస్తూ, పారదర్శకంగా నిర్వహణ సాగిస్తూ ఉంది. హిందూ భక్తుల మనోభావాలతో రాజకీయం చేయడం అనవసరం. భక్తుల విశ్వాసాన్ని కలతపెట్టే తప్పుడు ఆరోపణలు వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.టీటీడీ ధార్మిక విధేయతతో పనిచేస్తూ, ప్రతి భక్తుడికి సమాన న్యాయం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇది హిందూ భక్తుల విశ్వాసానికి నిలయంగా కొనసాగుతూనే ఉంటుంది. రాజకీయం కోసం టీటీడీపై అసత్య ఆరోపణలు చేయడం భక్తుల మనసులను కలతకు గురిచేయడం తప్ప మరేమీ చేయదు..

అప్పన్న గౌనప
9440733620

## విధి నిర్వహణలో నైపుణ్యాలు అవసరం: లింక్డ్ఇన్ స్కిల్స్ ఆన్ ది రైజ్ 2025

హైదరాబాద్, 20 మార్చి 2025: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్ వర్క్ అయిన లింక్డ్ఇన్, 'స్కిల్స్ ఆన్ ది రైజ్ 2025' జాబితాను విడుదల చేసింది, నిపుణులు తమ ఉద్యోగ విధులలో ముందుండడానికి పెట్టుబడి పెట్టవలసిన 15 నైపుణ్యాలను ఇది వెల్లడించింది. భారతదేశంలో కంపెనీలు నియమించుకుంటున్న టాప్5 వేగంగా అభివృద్ధి చెందుతున్న నైపుణ్యాలలో సృజనాత్మకత మరియు ఆవిష్కరణ (#1), కోడ్ సమీక్ష (#2), సమస్య పరిష్కారం(#3), ప్రీ-స్క్రీనింగ్ (#4), మరియు వ్యూహాత్మక ఆలోచన(#5) ఉన్నాయి. భారతదేశంలో 2030నాటికి చాలా ఉద్యోగాలలో ప్రస్తుతం ఉపయోగించే 64% నైపుణ్యాలు మారుతాయని అంచనా వేయబడినందున, లింక్డ్ఇన్ పరిశోధన ప్రకారం 25% మంది నిపుణులు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు లేవని ఆందోళన చెందుతున్నారు. లింక్డ్ కెరీర్ ఎక్స్ పర్ట్ మరియు ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నీరాజిత బెనర్జీ మాట్లాడుతూ, "ఇండియా ఇంక్. ప్రాథమిక నైపుణ్యాల పునఃస్థాపనను ఎదుర్కొంటోంది. ఏఐ మనం పనిచేసేవిధానాన్ని మారుస్తున్నందున, సృజనాత్మకత, సమస్య పరిష్కారం, వ్యూహాత్మక ఆలోచన వంటి సాఫ్ట్ స్కిల్స్ ఇకపై 'కలిగి ఉండటం అనేది మంచిది' మాత్రమే కాదు అవి వ్యాపారానికి కీలకమైనవి. అదే సమయంలో, అన్ని ఉద్యోగ విధులలో ఏఐ అక్షరాస్యత ఒక ప్రాథమిక అంచనాగా మారుతోంది. యజమానులు కస్టమర్ ఎంగేజ్మెంట్, స్టేక్ హోల్డర్ నిర్వహణను కూడా రెట్టింపు చేస్తున్నారు, వ్యాపార చతురతను గతంలో కంటే మరింత విలువైనదిగా మారుస్తున్నారు. ఈ సంవత్సరం "స్కిల్స్ ఆన్ ది రైజ్" జాబితా అనేది 2025లో కంపెనీలు నియమించుకుంటున్న నైపుణ్యాలను గుర్తించడానికి మరియు నేర్చుకోవడానికి నిపుణులకు తప్పనిసరిగా ఉండవలసిన వనరు" అని అన్నారు.




## మచ్లీపట్నంలో రాంరాజ్ షోరూమ్ ప్రారంభం



దక్షిణాది తెల్లదుస్తుల అమ్మకాలలో మంచి పురోగతిని సాధించిన రాంరాజ్ కాటన్ కంపెనీ అన్ని ముఖ్యమైన కేంద్రాలలో తన షోరూమ్లను ప్రారంభిస్తోంది. ఇప్పటికే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల కోసం, ఇ ఆన్లైన్ అమ్మకాలను ప్రారంభించడంతో పాటు శ్రీలంక, సింగపూర్, మలేషియా మరియు ఇతర దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. రామరాజ్ కాటన్ కంపెనీ తన తదుపరి కొత్త షోరూమ్ను ఆంధ్రప్రదేశ్లోని మచ్లీపట్నంలో మార్చి 20, 2025న 7/475, 7/476, గొడుగుపేట, బృందావన్ టాకీస్ ఎదురుగా, మచ్లీపట్నం - 521001 వద్ద ప్రారంభించింది. ఏపి గనులు మరియు భూగర్భ శాస్త్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర షోరూమ్ను ప్రారంభించగా సీనియర్ టిడిపి నాయకుడు, & ఎపి గ్రంథాలయల మాజీ ఛైర్మన్,గొర్రెపాటి గోపి చంద్ దీపప్రజ్వలన చేసారు. పువ్వాడ రామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులు మొదటి కొనుగోలు చేసారు. రామ్రాజ్ షోరూమ్ సిబ్బంది, అతిధులకు ఆత్మీయ స్వాగతం పలికారు.


## వరుసగా ఐదో రోజూ లాభాలే

### 77 వేలు దాటిన సెన్సెక్స్

హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయిస్తున్నాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.

భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు రికవరీ బాట పట్టాయి. ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ సూచీలు లాభాలను ఆర్జిస్తున్నాయి. వరుసగా ఐదో రోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయిస్తున్నాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.

గురువారం ముగింపు (76,348)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 200 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా ఎనర్జీ, ఫైనాన్సియల్, ఆటో స్టాక్స్ బాగా లాభపడ్డాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 77 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 557 పాయింట్ల లాభంతో 76, 905 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు



159 పాయింట్ల లాభంతో 23, 350 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్లో మనప్పురం ఫైనాన్స్, బీఎస్ఈ లిమిటెడ్, హింద్ పెట్రో, టిటాగర్ షేర్లు లాభాలను ఆర్జించాయి. జిందాల్ స్టెయిన్లెస్, వోల్టాస్, నాల్కో, సీజీ పవర్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 706 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 530 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.97గా ఉంది.

## వాణిజ్య వాహనాలకు పూనావాలా ఫిన్కార్ప్ రుణాలు




ముంబై: కన్స్యూమర్& ఎంఎస్ఎంఈ రుణాలపై దృష్టి సారించిన, సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేసిన ఎన్బిఎఫ్సి పూనావాలా ఫిన్కార్ప్ లిమిటెడ్, తమ వాణిజ్య వాహన సెక్యూర్డ్ లోన్ వ్యాపారాన్ని ప్రారంభించడంతో దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. సివీ ఆపరేటర్లకు రవాణా సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా అవసరమైన లాజిస్టిక్స్ మరియు సరఫరా చైన్ రంగాలను బలోపేతం చేయడం ఈ కొత్త ఆఫర్ లక్ష్యం. ఈ ఆవిష్కరణలో భాగంగా, పూనావాలా ఫిన్కార్ప్ దాని రిస్క్-ఫస్ట్ విధానంతో అనుసంధానించబడిన సాంకేతిక పరిష్కా రాన్ని కూడా పరిచయం చేసింది. ఇది కస్టమర్లకు డాక్యుమెంటేషన్ ప్రక్రియను తగ్గించడంతో పాటుగా వేగవంతమైన టర్నరౌండ్ సమయం, సౌకర్యవంతమైన ఆన్బోర్డింగ్ అనుభవా న్ని అనుమతిస్తుంది. పూనావాలా ఫిన్కార్ప్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ అరవింద్ కపిల్ మాట్లాడుతూ,"వాణిజ్యరవాణా రంగం మన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతోంది. మా కొత్త వాణిజ్య వాహన రుణం క్రమబద్ధీకరించబడిన ప్రక్రియలు, ఇబ్బంది లేని డాక్యుమెం టేషన్తో రవాణాదారుల ఆర్థిక అవసరాలను తీర్చటం సులభతరం చేస్తుంది" అని అన్నారు.

## క్రిస్ప్ను ఆవిష్కరించిన ఫోన్ పే వెల్త్

మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్మెంట్లో తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే ప్రత్యేక టూల్ అయిన CRISPను లాంచ్ చేశామని ఫోన్ పే వెల్త్ నేడు ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్ను ఇన్వెస్టర్ ఎంపిక చేసేటప్పుడు, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించి, సరైన నిర్ణయం తీసుకోవడంలో ఈ టూల్ ఉపయోగపడుతుందని ఫోన్పే వెల్త్ తెలిపింది. భారతదేశంలో డిసెంబర్ 31, 2019 నాటికి 2 కోట్ల మంది మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లు ఉండగా, డిసెంబర్ 31, 2024 నాటికి వారి సంఖ్య 5.3 కోట్లకు చేరింది, అయితే సరైన ఫండ్లను ఎంచుకోవడమనేది ఇప్పటికీ చాలా మంది ఇన్వెస్టర్లకు ఒక ముఖ్యమైన సవాలుగా నిలుస్తోంది. ఈ తరుణంలో వచ్చిన ఈ స్పెషల్ టూల్ ఇన్వెస్టర్ల సమస్యకు పరిష్కారం చూపనుంది.

కన్సిస్టెన్సీ (స్థిరత్వం), రిస్క్ (ఆర్థిక నష్టం), ఇన్వెస్ట్మెంట్ స్టైల్ (ఇన్వెస్ట్ చేసే విధానం) ఆఫ్ ది పోర్ట్ఫోలియో) టూల్ అనేది, ఏదైనా ఫండ్ను ఎంపిక చేసేటప్పుడు, ఆ ఫండ్ గతంలో ఇచ్చిన రాబడిపై మాత్రమే ఇన్వెస్టర్లు ఆధారపడకుండా, అంతకు మించిన పూర్తి సమాచారాన్ని ఇస్తూ, క్లిష్టమైన సమస్యకు సమగ్రమైన పరిష్కారాన్ని అందించి వారికి సహాయపడుతుంది. రిటైల్ ఇన్వెస్టర్లు, ముఖ్యంగా వెల్త్టెక్ ప్లాట్ఫామ్ల ద్వారా ఇన్వెస్ట్ చేసే వారు, తాము ఇన్వెస్ట్ చేయాలనుకున్న ఫండ్ను ఎంచుకునేటప్పుడు, అది నిర్దిష్ట కాలవ్యవధిలో ఎంత బాగా పెర్ఫామ్ చేసిందన్న దానిపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇది ఇన్వెస్టర్లు తరచుగా ఇన్వెస్ట్మెంట్ ఎంపికలో తప్పులు చేసేందుకు కారణమవుతోంది.

"మ్యూచువల్ ఫండ్స్లో ఇన్వెస్ట్ చేయడంపై ఆ ఇండస్ట్రీ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో పాటు వెల్త్టెక్ ప్లాట్ఫామ్ల రూపంలో మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్మెంట్ ప్రక్రియ ప్రజలందరికీ సమానంగా అందుబాటులోకి రావడం వల్ల మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. ఫోన్ పే వెల్త్లో వినూత్న టూల్స్ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా,మా ప్లాటఫామ్లోఇన్వెస్ట్ చేస్తున్నవాళ్లకు సహకారం అందించడంపై మేము దృష్టి పెడుతున్నాము. ఇన్వెస్టర్లు ప్రధాన పెట్టుబడి సూత్రాలను తెలుసుకుని, పాటించడానికి, అలాగే వారి సంపద సృష్టి ప్రయాణాన్ని సరైన ఆలోచనతో ముందుకు కొనసాగించడానికి సహాయపడే పరిశోధన, టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్లను డెవలప్ చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని షేర్.మార్కెట్ (ఫోన్పే వెల్త్) ఇన్వెస్ట్మెంట్ ప్రోడక్ట్ల అధిపతి నీలేష్ డి నాయక్ అన్నారు.

## భారతీయ ప్రకటనల పరిశ్రమలోకి ఏఐ




ముంబై : ముంబైలో జరిగిన ఐసీఏఎస్ గ్లోబల్ డైలాగ్స్ సమ్మిట్ సందర్భంగా జరిగిన గ్లోబల్ అడ్డా కార్యక్రమంలో తన తాజా నివేదిక 'యాడ్ నెక్స్ట్: ది ఏఐ ఎడిషన్' విడుదల చేసినట్లు అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ) అకాడమీ ప్రకటించిం ది. ఇది ప్రకటనల పరిశ్రమపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావంపై లోతైన అన్వేషణ. ముఖ్యంగా డైనమిక్ భారతీయ మార్కెట్పై దృష్టి సారిస్తుంది. బ్రాండ్లు వినియోగదారులతో అనుసంధానం కావడాన్ని, ప్రచారాలను గరిష్ఠ ప్రయోజనం పొందేలా చేయడం, అనుభవాలను వ్యక్తిగతీకరించడం లాంటి వాటిని ఏఐ ప్రాథమికంగా పునర్నిర్మిస్తున్నందున ఈ నివేదిక ఒక కీలకమైన దశలో వెలువడినట్లయింద. ఈ అధ్యయనాన్ని డిజైన్ టెక్ సంస్థ పారలల్ హెచ్క్యూ నిర్వహించింది. గూగుల్, గేమ్స్ 24X7 మద్దతుతో జరిగిన ఈ అధ్యయనం ఏఎస్సీఐ అకాడమీలో ఆలోచనా నాయకత్వ పనిలో భాగం. దీనికి డియాజియో, హిందుస్థాన్ యూనిలీవర్ మోండెలెజ్, నెస్లే, సిప్లా హెల్త్, కోకా-కోలా, కోల్గేట్, పెప్సికో, పి&జి, కెన్వ్యూ, బజాజ్ ఆటో, డ్రీమ్ స్పోర్ట్స్ మద్దతు ఇస్తున్నాయి. డిజిటల్ పర్యావరణ వ్యవస్థలోని బ్రాండ్లు, ఏజెన్సీలు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, నియంత్రణ సంస్థలు, సాంకేతిక ఆవిష్కర్తలతో సహా 27 మందికి పైగా భారతీయ ప్రముఖులు, ఆలోచనా నాయకుల దృక్పథాలను ఈ నివేదిక ఒకచోట చేర్చింది. ప్రాథమిక అధ్యయనం, ఫోకస్ గ్రూపులు, ముఖాముఖి ఇంటర్వ్యూలు, ద్వితీయ అధ్యయనం, అభిప్రాయ కథనాల కలయిక ద్వారా, ఈ నివేదిక, ప్రకటనలలో ఏఐ అందించే అవకాశాలు, సవాళ్ల గురించి సూక్ష్మస్థాయి అవగాహనను అందిస్తుంది.

## మధుమేహ చికిత్స కోసం జెనియా




టైప్ 2 మధుమేహం ఉన్నవారిలో గ్లైసెమిక్ నియంత్రణ, గుండె వైఫల్యం మరియు దీర్ఘకాలిక మూత్రపిండ సంరక్షణ కోసం సుప్రసిద్ధ ఎస్జిఎల్టి 2 ఇన్హిబిటార్ అయిన జెనియా (ఎంపాగ్లిఫ్లోజిన్ మరియు దాని కలయికలు)ను భారతీయ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ సంస్థ USV విడుదల చేసింది. ఈ విడుదల రూ. 1,100 కోట్ల ఎస్జిఎల్టి 2ఐ మార్కెట్లో యుఎస్వి ఉనికిని మరింతగా బలోపేతం చేస్తుంది. నోటి ద్వారా తీసుకునే మధుమేహ చికిత్స ఔషధాలలో దాని నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది. జెనియా (ఎంపాగ్లిఫ్లోజిన్ 10ఎంజి & 25 ఎంజి), జెనియా ఎం (ఎంపాగ్లిఫ్లోజిన్12.5 ఎంజి + మెటాఫార్మిన్ 500 ఎంజి ఐఆర్ R / 1000 ఎంజి ఈఆర్), మరియు జెనియా ఎస్టి (ఎంపాగ్లిఫ్లోజిన్ 25 ఎంజి + సిటాగ్లిప్టిన్ 100 ఎంజి)ను యుఎస్వి పరిచయం చేసింది. ఈ ఆవిష్కరణ గురించి యుఎస్వి మేనేజింగ్ డైరెక్టర్ప్రశాంత్ తివారీ మాట్లాడు తూ "భారతదేశంలో 101 మిలియన్లకు పైగా టైప్2 డయాబెటిస్, 136 మిలియన్ల మంది ప్రీడయాబెటిస్ సమస్యలతో బాధపడుతున్నారు. జెనియాతో, మేము ఈ విభాగంలో మా నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ ఆధునిక డయాబెటిస్ సంరక్షణకు అవకాశాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మెరుగైన రోగి ఫలితాల కోసం సరసమైన, అధిక-నాణ్యత చికిత్సలను అందించడానికి యుఎస్వి కట్టుబడి ఉంది" అని అన్నారు.

## బ్రేక్ ఫాస్ట్ సెరియల్ పోర్ట్ ఫోలియోను విస్తరించిన నెస్లే




నెస్లే ఇండియా తన తాజా ఆఫర్ను అల్పాహార తృణధాన్యాల కేటగిరీలో ఆవిష్కరించ డానికి ఉత్సాహంగా ఉంది - మంచ్ చోకో ఫిల్స్, ఇప్పుడు భారతదేశం అంతటా అందు బాటులో ఉంది. ఈ తృణధాన్యం ఒక కరకరలాడే ఔటర్షెల్ మరియు చాక్లెట్ ఫిల్లింగ్తో కూడిన అద్భుతమైన కలయికతో అల్పాహారాన్ని ఉత్తేజపరిచేలా సెట్ చేయబడింది, ఇది అనుభూతి-గుడ్ మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ అనుభూతిని కోరుకునే వారికి ఇది సరైనది. రిచ్ మిల్క్ చాక్లెట్ ఫిల్లింగ్తో, నెస్లే మంచ్ చోకోఫిల్స్ ప్రతి కాటులోనూ ఆనందాన్ని కలిగిస్తాయి. ప్రారంభోత్సవం గురించి నెస్లే ఇండియా, బ్రేక్ ఫాస్ట్ సెరియల్స్ డైరెక్టర్ వరుణ్ సేతురామన్ మాట్లాడుతూ, "నెస్లేలో, మేము భారతదేశం అంతటా అల్పాహారం పట్టికలలో ఉత్సాహం మరియు ఆవిష్కర ణలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. మంచ్ చోకోఫిల్స్ వారి రోజును నవ్వుతూ, నవ్వుతూ ప్రారంభించాలని కోరుకునే వినియోగదారుల కోసం మరియు వినియోగదారుల ఉదయానికి వైవిధ్యం." అన్నారు.

## నిఫ్టీ 1డి రేట్ లిక్విడ్ ఇటిఎఫ్ ప్రారంభించిన ఏంజెల్ వన్

ముంబై : ఏంజెల్ వన్ అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్, ప్రముఖ ఫిన్టెక్ ప్లేయర్ ఏంజెల్ వన్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ - ఏంజెల్ వన్ నిఫ్టీ 1డి రేట్ లిక్విడ్ ఇటిఎఫ్ - గ్రోత్, ఓపెన్-ఎండ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్ 1డి నిఫ్టీ ఇన్డెక్స్. కొత్త ఫండ్ ఆఫర్ 20 మార్చి 2025 నుండి 24 మార్చి 2025 వరకు సబ్ స్క్రిప్షన్ కోసం తెరవబ డుతుంది. ప్రారంభోత్సవంలో ఏంజెల్వన్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సీఈఓ హేమెన్ భాటియా మాట్లాడుతూ, "ఏంజెల్ వన్ నిఫ్టీ 1డి రేట్ లిక్విడ్ ఇటిఎఫ్ - గ్రోత్ అనేది పెట్టుబడిదారులకు వారి నిష్క్రియ నిధులపై రాబడిని ఆప్టిమైజ్ చేయడానికి స్మార్ట్ మరియు సమర్థవంతమైన మార్గాన్ని అందించడానికి రూపొందించబడింది అన్ని రకాల పెట్టుబడిదారుల కోసం సాధనం."ఇది అన్నారు.

## సరికొత్త డీల్స్తో క్లియర్ ట్రిప్ 'క్లియర్ చాయిస్'




వేసవి ప్రయాణ సీజన్ వేగంగా సమీపిస్తుండటంతో , ఫ్లిప్కార్ట్ కంపెనీ అయిన క్లియర్ ట్రిప్, దాని అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న #నేషన్ ఆన్ వెకేషన్ సేల్ యొక్క మూడవ ఎడిషన్తో తిరిగి వచ్చింది. మార్చి 20న ప్రారంభమయ్యే ఈ 9 రోజుల ప్రయాణ మహోత్సవం, విమానాలు, హోటళ్ళు మరియు ఇతర ప్యాకేజీలలో అతిపెద్ద డిస్కౌంట్లను తీసుకువస్తుంది, వినియోగదారులు తమ కలల సెలవులను సాటిలేని ధరలకు బుక్ చేసుకునే అవకాశం దీని వలన లభిస్తుంది. మింత్రా మరియు ఫ్లిప్ కార్ట్ లాయల్టీ సభ్యులు క్లియర్ ట్రిప్ మరియు ఫ్లిప్కార్ట్ ట్రావెల్ ప్లాట్ ఫామ్లపై ప్రత్యేకమైన డిస్కౌంట్లు మరియు ఆఫర్లను కూడా పొందుతారు. ఈ ప్రారంభం గురించి క్లియర్ట్రిప్ చీఫ్ గ్రోత్ & బిజినెస్ ఆఫీసర్ అనుజ్ రాఠీ మాట్లాడుతూ "ప్రయాణధరల నమూనాలలో ఆవిష్కరణలను తీసుకురావటానికి క్లియర్ట్రిప్ కట్టుబడి ఉంది.రాబోయే నెలల్లో విమాన ఛార్జీల ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనావేయబడినందున,ఈ ఎడిషన్ ప్రయాణికులు ముందుండటానికి సహాయప డేందుకు మాదైన మార్గం. ముందుగానే ప్రణాళిక చేసుకోవడం ద్వారా, కస్టమర్లు ధరల హెచ్చుతగ్గుల యొక్క అనిశ్చితిని నివారించుకోవచ్చు. ప్రయాణాన్ని ఇబ్బంది లేని, సరసమైన మరియు ఉత్తేజకరమైన విధంగా ఆస్వాదించవచ్చు" అని అన్నారు.

## ఐఎన్ 10లో చున్నీ హంతకుడు కథ

చున్నీ(దుపట్టా)తో హత్యలు చేసే హంతకుడు చివరకు పట్టుబడ్డాడు. డాక్యుబే తాజా వాస్తవిక డాక్యుమెంటరీ భారతదేశంలోనే అత్యంత కలత పెట్టే ఘోరమైన వరుస నేరాలను కళ్ల ముందు చూపుతుంది.

గోవాకు చెందిన సీరియల్ కిల్లర్ మహానంద్ నాయక్ పతనమైన కథ లోతులను వివరిస్తుంది. 16 మంది మహిళలను హత్య చేసిన ఆరోపణలను ఎదుర్కొని రెండు నేరాల్లో మాత్రమే శిక్ష పడిన మహానంద్ నాయక్ కథ ఇది. ఇప్పటికీ అతడికి విడుదలయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో., ఈ డాక్యుమెంటరీ న్యాయ వ్యవస్థలోని లొసుగులను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో ఎత్తి చూపుతుంది. అలాగే బాధితుల కథలు, సంవత్సరాలుగా చట్టాన్ని తప్పించుకుని తిరుగుతున్న హంతకుడి భయానక మనస్తత్వాన్ని చూపిస్తుంది.

జగ్గర్నాట్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో, సమర్ఖాన్ నిర్మాణంలో పాట్రిక్ గ్రాహమ్ దర్శకత్వం వహించిన ది దుపట్టా కిల్లర్, గతంలో ఎప్పుడూ చూడని లోతైన విశ్లేషణను అందిస్తుంది. డాక్యుమెంటరీ చూసిన తర్వాత కూడా ఆ ప్రత్యక్ష కథనాలు మనల్ని వెంటాడతాయి. ఇలాంటి దారుణమైన కేసులతో మన దేశంలో ఏర్పడిన అనిశ్చిత వాతావరణాన్ని మార్చాలనే ప్రయత్నానికి, ఈ డాక్యుమెంటరీ ఒక మేల్కొలుపులా పనిచేస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అత్యావశ్యకం.

ఐఎన్10 మీడియా నెట్ వర్క్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్య పిట్టీ ఏమంటారంటే, "డాక్యుబేలో, మేము కేవలం సమాచారం ఇవ్వాలనుకోవట్లేదు. నాటకీయతతో కూడిన మరిన్ని కథలను ప్రదర్శించాలనే తపనతో ఉన్నాము. అవి ఆసక్తిని రేకెత్తించడంతో పాటు మార్పు దిశగా నడిపిస్తాయి. దుపట్టా కిల్లర్ అనేది మన న్యాయవ్యవస్థలోని క్లిష్టమైన అంశాలు, సమాజంపై నేరం ఎలా ప్రభావం చూపిస్తుందో వివరిస్తుంది. వ్యవస్థలో జవాబుదారీతనం, సంస్కరణల అవసరాన్ని ఆకాంక్షించేవారంతా ఈ డాక్యుమెంటరీ తప్పనిసరిగా చూడాలని కోరుతున్నాం." అన్నారు. అలాగే దర్శకత్వం గురించి మాట్లాడుతూ




"ఈ డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించడం ఒక అనూహ్య అనుభూతినే కాదు, దిగ్భ్రాంతికరమైన చేదు అనుభవాన్నీ మిగిల్చింద'ని చెప్పారు. 'నిజ జీవిత కథలను ఎంచుకున్నప్పుడు, వాటిని చూపించడంలో, పాత్రధారుల జీవితాలను ప్రభావితం చేసే అంశాల్లో సమతుల్యతను పాటించాలని నేను నమ్ముతాను. మేము జరిగిన భీభత్సాన్ని సంచలనాత్మకంగా మార్చాలనుకోలేదు, వ్యవస్థలోని లోతైన సమస్యలను వెలుగులోకి తేవాలనుకున్నాం. ఈ నేరాలకు దారితీసిన పరిణామాలు, మూగబోయిన గొంతులను వినిపించాలనుకున్నాం .ది దుపట్టా కిల్లర్ కేవలం గతం గురించి మాత్రమే కాదు, జరుగుతున్న ప్రస్తుతం గురించి, ఇంకా భవిష్యత్తు ఎలా మారాల్సిన అవసరం ఉందో కూడా." అని వివరించారు.

## ఐకానిక్ వైట్ విస్కీ అమ్మకాల జోరు




ముంబై, మార్చ్ 2025: భారతదేశములో 3వ అతిపెద్ద స్పిరిట్స్ కంపెనీ మరియు ఐకానిక్ వైట్ విస్కీఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అయిన అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఏబిడి), ఆర్థిక సంవత్సరములో ఇంకా మూడు వారాలు మిగిలి ఉండగా, తన ప్రధాన బ్రాండ్ ఎఫ్వై 24-25లో 50 లక్షల లేదా 5 మిలియన్ల కేసుల అమ్మకాలను దాటి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపి, ప్రపంచ వ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్స్లో ఒకటిగా తన స్థానాన్ని బలపరచుకుంది. సెప్టెంబరు 2023లో తన ప్రారంభము నుండి, ఐకానిక్ వైట్ విస్కీ తన సమకాలీన ఉత్పత్తి డిజైన్ మరియుధృఢమైన వినియోగదారు డిమాండ్ ఆధారంగా ప్రెస్టీజ్ & అబౌ విభాగములో వేగాన్ని పుంజుకుంది.

ఐకానిక్ వైట్ విస్కీ ప్రవేశపెట్టబడినప్పుడు తూర్పు మరియు ఉత్తర భారతములో ఎఫ్వై22-23 లో 302 లక్షల కేసుల అమ్మకాలను రికార్డ్ చేసింది. ఎఫ్వై 23-24లో అమ్మకాలు 22.7 లక్షల కేసులకు పెరిగాయి, దీనితో డ్రింక్స్ ఇంటర్నేషనల్'స్ మిలియనీర్'స్ క్లబ్ రిపోర్ట్ 2024 ప్రకారం దీనికి 2023 కొరకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందిన స్పిరిట్స్ బ్రాండ్ గా గుర్తింపు పొందింది. తన విశేషమైన పురోగతిని కొనసాగిస్తూ, ఈ బ్రాండ్ ఎఫ్ ?వై24-25లో 50 లక్షలు లేదా 5 మిలియన్ కేసులను అధిగమించింది.

ఐకానిక్ వైట్ విస్కీ మైలురాయి గురించి ఆలోక్ గుప్త, మేనేజింగ్ డైరెక్టర్, అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్, మాట్లాడుతూ "తన అధునాతన బ్లెండ్ మరియు స్టైలిష్ ప్యాకేజింగ్ కొరకు యువతలో ప్రాచుర్యంలో ఉన్న విస్కీగా ఐకానిక్ వైట్ విస్కీ దేశములోనే మొదటి స్థానములో నిలిచి ఎఫ్వై 25 లో కేవలం 344 రోజులలో 50లక్షల కేసులను దాటడం అనేది ఏబిడికి ఒక నిర్వచించే క్షణము. ఈ బ్రాండ్ ఎల్డిఏ బ్రాకెట్లోకి ప్రవేశిస్తున్న వయసుకు వచ్చిన వినియోగదారుల ఊహలను తెలుసుకోగలుగుతున్న విధానానికి, అలాగే ప్రతిష్ఠాత్మక ప్రపంచవ్యాప్త విస్తరణ ప్రణాళికలతో 5 దేశాలలో అంతర్జాతీయ గుర్తింపు పొందినందుకు మేమెంతో గర్విస్తున్నాము. ఈ మైలురాయి దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా మా ఏకీకృత తయారీ మరియు పంపిణి బలాలను పెంచుతూ, అధిక-మార్జిన్ ప్రెస్టీజ్ అండ్ అబౌ విభాగములో మా ఉనికిని పెంచడముపై మా వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుంది." అన్నారు.

## సిగ్నేచర్ గ్లోబల్ షేర్లకు నువామా సిఫార్స్

సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) లిమిటెడ్ షేర్లను కొనుగోలు చేయాలని బ్రోకరేజ్ సంస్థ నువామా సిఫార్సు చేసింది, ప్రస్తుత మార్కెట్ ధర కంటే 35% ఎక్కువ, రూ. 1,436 లక్ష్య ధరను ఇది నిర్ణయించింది. మార్చి 17, 2025న మార్కెట్ ముగింపు నాటికి, ఈ స్టాక్ ఒక్కో షేరుకు రూ.1,062.95 వద్ద ట్రేడవుతోంది. సిగ్నేచర్ గ్లోబల్ రాబోయే ప్రాజెక్టుల కోసం 21 మిలియన్ చదరపు అడుగులకు పైగా గణనీయమైన ల్యాండ్ బ్యాంక్ను నిర్మించింది, దీని అమ్మకాల సామర్థ్యం రూ. 350 బిలియన్లకు మించి ఉంటుందని అంచనా. కంపెనీ వ్యూహాత్మకంగా సదరన్ పెరిఫెరల్ రోడ్, ద్వారకా ఎక్స్ప్రెస్వే మరియు సోహ్నా వంటి అధిక-వృద్ధి చెందుతున్న సూక్ష్మ-మార్కెట్లలో భూమిని కొనుగోలు చేసింది. గురుగ్రామ్లోని అగ్రశ్రేణి డెవలపర్లు, సిగ్నేచర్ గ్లోబల్ వంటి వారు తమ ప్రాజెక్టులను త్వరగా అమ్మేస్తున్నారు. కస్టమర్ ప్రాధాన్యత నుండి ప్రయోజనం పొందుతున్నారు. నగదు సేకరణలు పెరగడం, లాభదాయకత మెరుగుపడటంతో, నగదు ప్రవాహం పెరుగుతూనే ఉంటుందని భావిస్తున్నారు. సిగ్నేచర్ గ్లోబల్ 2027 నాటికి నికర-నగదు స్థితిని సాధించే మార్గంలో ఉందని, దాని ఆర్థిక స్థిరత్వం, దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని నువామా విశ్వసిస్తోంది.

## నోటి దుర్వాసనలకు చెక్ లిస్టరీన్ మౌత్ వాష్




ప్రపంచ ఓరల్ హెల్త్ డే సందర్భంగా లిస్టరీన్, #1 ప్రపంచంలో మొదటి మౌత్ వాష్ బ్రాండ్ని మొదలుపెట్టింది [1] మరియు ఆఅ అగ్ర మౌత్ వాష్ పరిశ్రమ ఈ రోజు'లిస్టిన్ లాబ్స్"ని మొదలుపెట్టింది. అది ఒక చక్కని కార్యక్రమం. అది రోజూ మౌత్ వాష్ని ఉపయోగించడం ద్వారా చక్కని ఓరల్ కేర్ యొక్క ప్రాముఖ్యత ని హైలెట్ చేసింది మరియు అది లిస్టరిన్ యొక్క పారంపర్యాన్ని మౌత్ వాష్ రీసర్చ్ మరియు పురోగతి విభాగం లో గత 145 సంవత్సరాలుగా కొనసాగిస్తూనే ఉంది. లిస్టరిన్ ల్యాబ్స్ ఈవెంట్లో నోటి సంరక్షణకు సంబంధించిన అనేక ఇంటరాక్టివ్ డెమోలు మరియు సైంటిఫిక్ ఇమ్మర్షన్ లు ఉన్నాయి, ఇందులో 'బ్రష్ చేసిన తర్వాత కూడా మీ నోటిలో ఏమి మిగిలి ఉంటుంది, 'మౌత్వాష్ కస్టమైజేషన్' స్టేషన్ అలాగే 99.9% జెర్మ్లను తొలగించడంలో సహాయపడే బ్రాండ్ యొక్క అధునాతన ఉత్పత్తుల ఆవిష్కరణలను ప్రదర్శించింది.

ఎనామెల్ను బలోపేతం చేయడం మరియు ఫలకాన్ని తగ్గించడం ద్వారా కావిటీస్నుండి రక్షించడంలో సహాయపడుతుంది, తద్వారా సైన్స్-ఆధారిత సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ ప్రయోగాత్మక కార్యక్రమంలో ప్రముఖ ఆరోగ్య ప్రభావశీలులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయు లైన ఐడిఏ అధికారిక ఆఫీసర్ డాక్టర్ అశోక్ ధోబ్లే, గౌరవనీయులైన ఐడిఏ అధికారిక ఆఫీసర్ డాక్టర్ దీపక్ ముచ్చాల గౌరవనీయులైన ఐడిఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సంజయ్ జోషి మరియు కెన్వ్యు ఆర్&డి బృందంతో సహా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులతో చర్చనీయాంశమైంది.

## ఉగాది ఆఫర్లు ప్రకటించిన సామ్సంగ్




గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, గుడి పడ్వా మరియు ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్ను ప్రీమియం ఏఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించింది, మార్చి 31, 2025 వరకు జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించటానికి సాటిలేని ఆఫర్లను అందిస్తుంది.

గృహ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్తూ , సామ్ సంగ్ యొక్క ప్రీమియం శ్రేణి టీవీలు ఏఐ-ఆధారిత చిత్ర నాణ్యత, లీనమయ్యే ధ్వని మరియు సొగసైన డిజైన్ లను అందిస్తాయి. వినియోగదారులు ఎంపిక చేసిన కొనుగోళ్లపై రూ. 2,04,990 వరకు విలువైన ఉచిత టీవీని లేదా రూ. 90,990 వరకు విలువైన ఉచిత సౌండ్బార్ను కూడా పొందవచ్చు

"సామ్సంగ్ వద్ద, మేము అత్యాధునిక సాంకేతికతను ఆకర్షణీయమైన డీల్లతో కలిపి అందించడం ద్వారా, అత్యుత్తమ సాంకేతికతను వారి ఇళ్లలోకి తీసుకు వచ్చి వినియోగదారుల వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తుంటాము.

మా ప్రీమియం ఏఐ -శక్తితో కూడిన టీవీలు వినోదాన్ని పునర్నిర్వచించాయి, అసమానమైన చిత్ర నాణ్యత, లీనమయ్యే శబ్దం మరియు సజావుగా కనెక్టివిటీని అందిస్తున్నాయి. మేము ఆసమ్ ఇండియాతో పండుగల మాసాన్ని జరుపుకుంటున్నప్పుడు, సామ్ సంగ్ యొక్క ఏఐ - శక్తితో కూడిన టీవీల శ్రేణిపై ప్రత్యేకమైన డీల్లను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఉత్తేజకరమైన పండుగ ఆఫర్ల ద్వారా, వినియోగదారులు తమ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచుకోవడానికి, తమ ప్రియమైనవారితో సాధ్యమైనంత లీనమయ్యే విధంగా వేడుక జరుపుకోవడానికి వీలు కల్పించడం ద్వారా ప్రీమియం హోమ్ ఎంటర్ టైన్ మెంట్ ను మరింత అందుబాటులోకి తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము," అని సామ్సంగ్ ఇండియా విజువల్ డిస్ ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లవేష్ డాంగ్ అన్నారు.









# ఆనందకర దేశాలు

**8వ సారి అగ్రదేశంగా నిలచిన ఫిన్లాండ్ - అమెరికా 24 స్థానం, భారత్ 118 వ స్థానం**

**ఈమధ్యకాలంలో ప్రతీఒక్కరి జీవితాల్లో ఆందోళన, ఒత్తిడి అనేవి పెరిగిపోతున్నాయి. మనస్ఫూర్తిగా నవ్వుకునే పరిస్థితులు కూడా చాలామందిలో దూరమైపోయాయి. అయితే ఓ దేశం మాత్రం సంతోషకరమైన జీవితం గడపడంలో ఎప్పటికీ ముందుంటోంది. వరుసగా ఎనిమిదోసారి కూడా ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా మొదటిస్థానంలో నిలిచింది. ఇంతకీ ఆ దేశం ఏంటి అని ఆలోచిస్తున్నారా ? అదే ఫిన్లాండ్. అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్బీయింగ్ రీసర్చ్ సెంటర్ ఆనందకర దేశాల జాబితాను రిలీజ్ చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.**




నేటి బిజీ బిజీ జీవితాల్లో ఆందోళన, ఒత్తిడి, అసంతృప్తి వంటివి సమాజంలో నానాటికీ పెరుగుతున్నాయి. దీంతో మనస్ఫూర్తిగా నవ్వుకోవడం కూడా అరుదైపోయింది. అలాంటిది ఆ దేశంలో మాత్రం ఆనందం ఎప్పటిలాగే వెల్లివిరుస్తోంది. జీవితం చాలా చిన్నది. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవ్వరికీ తెలీదు. ఉన్న కొద్దిపాటి జీవితాన్ని ఆనందంగా అనుభవించాలని చెబుతారు. కానీ, ఎంతమంది దీన్ని పాటిస్తున్నారు. ఆనందంగా ఉండడానికి వారుంటున్న ప్రదేశాలు ఎంతవరకు సపోర్టు చేస్తున్నాయి? ఈ ప్రపంచంలో అత్యంత ఆనందంగా ఉండే ప్రాంతాలు ఏవి? ఏయే దేశాల ప్రజలు అందరికంటే ఆనందంగా ఉంటున్నారు? ఆనందంగా జీవించడంలో భారతదేశ స్థానం ఎంత అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

అందుకే వరుసగా ఎనిమిదో సారి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా ఫిన్లాండ్ అగ్రస్థానంలో నిలిచింది. అదే ఫిన్లాండ్. అంతర్జాతీయ ఆనంద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్బీయింగ్ రీసర్చ్ సెంటర్ ఆనందకర దేశాల జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో మరోసారి ఫిన్లాండ్ సంతోషకరమైన దేశంగా అగ్రస్థానంలో నిలిచింది. రెండోస్థానంలో డెన్మార్క్, మూడో స్థానంలో ఐస్లాండ్, నాలుగో స్థానంలో స్వీడన్ దేశాలు నిలిచాయి. ఇక భారత్కు ఈసారి 118వ ర్యాంక్ వచ్చింది. గతేడాది మనదేశం 126వ స్థానం దక్కించుగా.. ఈసారి కాస్త ముందుకెళ్లింది. ఇక చైనా 68వ స్థానంలో, పాకిస్థాన్ 109వ స్థానంలో చోటు సంపాదించి మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. 2012 నుంచి ఐరాసకు చెందిన 'సస్టెయినబుల్ డెవలప్మెంట్ సొల్యూషన్స్ నెట్వర్క్' ఏటా ప్రపంచ ఆనంద నివేదికను వెల్లడిస్తూ వస్తోంది.

అమెరికాకు ఈ జాబితాలో 24వ స్థానం దక్కింది. పన్నెండేళ్ల క్రితం అగ్రరాజ్యం 11వ స్థానంలో ఉండేది. అప్పటినుంచి ప్రతీఏడాది దీని ర్యాంక్ పడిపోతూ వస్తున్నట్లు రిపోర్టు తెలిపింది. సంపద, వృద్ధితో పాటు ఆత్మ సంతృప్తి, సంబంధాలు, మనుషుల మధ్య విశ్వాసం, స్వేచ్ఛ, జీవనకాలం, అవినీతి వంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను తయారుచేశారు.

**ఫిన్ లాండ్ :** ప్రపంచంలో అత్యంత ఆనందంగా ఉండే దేశాల్లో ఫిన్లాండ్ మొదటి స్థానంలో ఉంటుంది. ఒకరిపై ఒకరికి నమ్మకం, భద్రత మొదలగునవన్నీ ఫిన్లాండ్ లో ప్రజలు అనుభవిస్తున్నారు.

**డెన్మార్క్ :** ప్రపంచంలోని అన్ని దేశాల వారం మొత్తం పనిగంటల్లో అతి తక్కువ పనిగంటలు కలిగిన దేశం ఇదే. కేవలం 33గంటల పనిగంటలు మాత్రమే అక్కడ పనిచేయాలి. వర్క్ లైఫ్ బ్యాలన్స్ మెయింటైన్ చేయడంలో డెన్మార్క్ చూపుతున్న నిబద్ధత కారణంగా ప్రపంచంలోని అత్యంత ఆనందకర దేశాల్లో స్థానంలో నిలిచింది.

**స్విట్జర్ లాండ్ :** స్విట్జర్ లాండ్ ప్రజల మధ్య సంబంధాలు వారిని సంతోషంగా ఉంచుతున్నాయి. ఒకరిపై ఒకరికి ఉండే ప్రేమ, అనురాగం వారి జీవితాలను సంతోషంగా మారుస్తున్నాయి.

**ఐస్ లాండ్ :** కొన్ని తరాల నుండి అక్కడి ప్రజలు ఆనందంగా ఉంటున్నారు. వర్క్ లైఫ్ బ్యాలన్స్ తో పాటు అక్కడ ఉండే సుందర ప్రకృతి దృశ్యాలు వారిలో ఆనందాన్ని పెంచుతున్నాయి.

**నెదర్లాండ్ :** సంతోష్ సూచీలో వేగంగా ఎదుగుతూ ఎంతో అభివృద్ధి అందుకున్న దేశం నెదర్లాండ్. 2005నుండి 2020వరకు సంతోష సూచీలో ఎగబాకుతూనే ఉంది.

**నార్వే ని** సూర్యుడు అస్తమించని దేశంగా చెప్పుకునే ఈ ప్రదేశంలో అక్కడి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆనందంగా ఉంచుతున్నాయి.

**స్వీడన్ :** వర్క్ లైఫ్ బ్యాలన్స్, సమానత్వం, తలసరి ఆదాయం ఎక్కువగా ఉండడం మొదలగునవన్నీ



## తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్న దేశాలు

సంతోషానికి **కనుచూపు మేరలో కూడా లేకుండా తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్న దేశాలు కూడా ఉన్నాయి. ఆ దేశాల జాబితా, అందుకు గల కారణాలు తోపాటు భారత్ ఏ స్థానంలో ఉందో చూద్దామా..ప్రపంచవ్యాప్తంగా ఆనంద స్థాయిలలో వైవిధ్యాలను నిర్ణయించడానికి ఆరు కీలక అంశాలను పరిగణలోనికి తీసుకుంటుంది ప్రపంచ సంతోష నివేదిక. ఈ అంశాల్లో సామాజిక మద్దతు, ఆరోగ్యం, ఆదాయం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతి లేకపోవడం తదితరాల ఆధారంగా జాబితాను అందిస్తుంది. వాటన్నింటిలో వెనుకబడి ఉండి అత్యల్ప సంతోషకరమైన దేశాలుగా నిలిచిన దేశాలేవంటే..**

**అఫ్ఘనిస్తాన్..** ప్రపంచ సంతోష సూచికలో 137 దేశాలలో అట్టడుగున ఉన్న ఆఫ్ఘనిస్తాన్తో తక్కువ ఆయుర్దాయం తోపాటు మహమ్మారికి ముందు నుంచి ఉన్న వివిధ నిరంతర సమస్యల సవాలును ఎదుర్కొంటుంది. దీనికి గొప్ప సాంస్కృతిక చరిత్ర ఉన్నప్పటికీ, పోరాటాలు, పౌరుల శ్రేయస్సును గణనీయంగా ప్రభావితం చేశాయి.

**లెబనాన్..** అఫ్ఘనిస్తాన్ తర్వాత, లెబనాన్ రెండవ అత్యల్ప సంతోషకరమైన దేశంగా దురదృష్టకర ఘనతను కలిగి ఉంది. ఈ దేశంలో అత్యంత సంతోషకరమైన దేశాల కంటే ఆయుర్దాయం ఎక్కువగా ఉన్నప్పటికీ సామాజిక-రాజకీయ సవాళ్లు, ఆర్థిక అస్థిరతతో సతమతమవుతోంది.

**సియెర్రా లియోన్..** ప్రపంచంలో మూడవ అత్యలప్ప సంతోషకరమైన దేశంగా ఆఫ్రికాలోని సియెర్రా లియోన్ నిలిచింది. తక్కువ సంతోష సూచికకు దోహదపడే ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ఆర్థిక అసమానతలు, రాజకీయ అస్థిరత, సామాజిక అశాంతి తీవ్రంగా ఉన్నాయి

**జింబాబ్వే..** ప్రపంచ సంతోష నివేదికలో నాల్గవ స్థానంలో ఉంది. యుద్ధంతో దెబ్బతిన్న అఫ్ఘనిస్తాన్, లెబనాన్, సియెర్రా లియోన్లతో పోలిస్తే జింబాబ్వే కొంచెం అనుకూలమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశం అల్లకల్లోల చరిత్ర, కొనసాగుతున్న సవాళ్లతో పోరాడుతోం. ఇది ఆ దేశలోని మొత్తం జనాభా శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

**డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో..** ఈ దేశం ఐదవ స్థానాన్ని దక్కించుకుంది. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సుదీర్ఘ చరిత్ర సంఘర్షణ, రాజకీయ తిరుగుబాటు, నిరంకుశ పాలన, బలవంతంగా స్థానభ్రంశం తదితర సవాళ్లను ఎదుర్కొంటుంది. ఈ అంశాలన్ని అత్యల్ప సంతోషానికి సూచిక.



**బోట్స్వానా..** బోట్స్వానా అఫ్ఘనిస్తాన్, లెబనాన్ వంటి దేశాల కంటే కొంచెం ముందుంది. ఇక్కడ సాపేక్ష స్థిరత్వం ఉన్నప్పటికీ, సామాజిక శ్రేయస్సులో వెనుబడి ఉండటంతో అత్యల్ప సంతోషకరమైన దేశాల్లో చేరింది.

**మలావి..**వేగంగా పెరుగుతున్న జనాభా, సారవంతమైన భూమి, నీటిపారుదల లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది మలావి. ఈ నేపథ్యంలోనే అక్కడ పౌరులు అనందానికి ఆమడం దూరంలో ఉండి, అసంతృప్తితో బతుకీడస్తున్నారు.

**కొమొరోస్..** ఈ దేశం రాజకీయ తిరుగుబాట్లు కారణంగా కొమొరోస్ను ప్రపంచంలోని అత్యల్ప సంతోషకరమైన దేశాల జాబితాలో చేర్చింది. ఇక్కడ ఉన్న సామాజిక-రాజకీయ దృశ్యం ప్రజలపై గణనీయంగా ప్రభావితం చూపుతోంది. అందువల్లే ఈ దేశం అసంతృప్తి వాతవరణంగా తార స్థాయిలో నెలకొంది.

**టాంజానియా..** ప్రధాన సంతోష సూచికలలో తక్కువ స్కోర్ల కారణంగా దీనిని ఈ జాబితాలో చేర్చారు. దేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో పలు తీవ్ర సవాళ్లను ఎదుర్కుంటుంది. ఇది మొత్తం దేశం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. అందవల్లే ఆధునిక ప్రపంచాన్ని నావిగేట్ చేయడంలో విఫలమవుతుంది. ఈ కారణాల రీత్యా అత్యల్ప సంతోషకరమైన దేశాల జాబితాలో చేరింది.

**జాంబియా** అత్యల్ప సంతోషకరమైన జాబితాలో చిట్టచివరన పదో స్థానంలో ఉన్న దేశం జాంబియా. దీన్ని సెంట్రల్ ఆఫ్రికన్ ఫెడరేషన్ అని పిలుస్తారు. ఇక్కడ ఉపాధి, రాజకీయ అనిశ్చిత, సామాజిక అసమానత తదితర సవాళ్లతో పోరాడుతోంది.

భారతదేశం ఈ జాబితాలో లేనప్పటికీ, అది చాలా వెనుకబడి లేదు. 'ప్రపంచంలోని అత్యంత తక్కువ సంతోషకరమైన దేశంగా 12వ స్థానంలో ఉంది.

సూర్య
విజయవాడ
శనివారం
22 మార్చి 2025

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'కన్నప్ప' నుంచి 'మహాదేవ శాస్త్రి' గ్లింప్స్



డా. మంచు మోహన్ బాబు పుట్టిన రోజు (మార్చ్ 19) సందర్భంగా 'కన్నప్ప' నుంచి మహాదేవ శాస్త్రిని పరిచయం చేశారు. ఈ మేరకు మేకర్లు ఓ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మహాదేవ శాస్త్రి పాత్ర కోసం మోహన్ బాబు ఎలా మేకోవర్ అయ్యారు? షూటింగ్ ఎలా జరిగింది? ఆ పాత్ర కోసం పడిన కష్టం ఏంటి? అని తెలియజేసేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సుద్దాల అశోక్ తేజ సాహిత్యం, శంకర్ మహదేవన్ గాత్రం, స్టీఫెన్ దేవస్సీ బాణీ అద్భుతంగా ఉంది. మహదేవ శాస్త్రి ఔనత్యాన్ని తెలియజేసేలా ఈ పాట ఉండబోతోందని అర్థం అవుతోంది. మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమాను ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్లు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అలాగే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అతి త్వరలోనే కన్నప్ప ట్రైలర్‌ను రిలీజ్ చేసి మరింతగా అంచనాలు పెంచేందుకు చిత్రయూనిట్ రెడీగా ఉంది.

## ఏప్రిల్25న 'ఎర్రచీర'



బేబీ డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న "ఎర్రచీర - ది బిగినింగ్" చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తుండగా, దర్శకుడు సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో కూడిన ఈ చిత్రం మొదట శివరాత్రి కానుకగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు వేసవి సీజన్‌లో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాతలలో ఒకరైన ఎన్ వివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్, అనేకమంది అఘోరాలతో శివుడిని అత్యద్భుతంగా చూపిస్తూ షూట్ చేసిన సీక్వెన్స్ అద్భుతంగా వచ్చిందని, కుటుంబం అంతా పిల్లలతో సహా చూసి ఆనందించదగ్గ సినిమా అని అన్నారు.

## రామ్‌చరణ్17 సంవత్సరంలో ఫినిష్



గేమ్ ఛేంజర్ తర్వాత రామ్ చరణ్ బుచ్చి బాబు డైరెక్షన్ లో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఉప్పెన తర్వాత బుచ్చి బాబు చేస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. బుచ్చి బాబు చేస్తున్న స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కథతో గ్లోబల్ స్టార్ రాం చరణ్ ఈసారి మెగా ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని చెబుతున్నారు. ఆర్సీ 16 గా రాబోతున్న ఈ సినిమాలో ఇప్పటికే క్రేజీ కాంబినేషన్స్ ని సెట్ చేసి భారీ ప్లానింగ్ తో వెళ్తున్నాడు బుచ్చి బాబు. అంచనాలు భారీగా ఉన్నాయి. బుచ్చి బాబు చేస్తున్న స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కథతో గ్లోబల్ స్టార్ రాం చరణ్ ఈసారి మెగా ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని చెబుతున్నారు. ఆర్సీ 16గా రాబోతున్న ఈ సినిమాలో ఇప్పటికే క్రేజీ కాంబినేషన్స్ ని సెట్ చేసి భారీ ప్లానింగ్ తో వెళ్తున్నాడు బుచ్చి బాబు. ఐతే ఆర్సీ 16 తర్వాత ఆర్సీ 17 సినిమా కూడా ఓకే అయిన విషయం తెలిసిందే. సుకుమార్ డైరెక్షన్ లో చరణ్ హీరోగా ఆ సినిమా రాబోతుంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లోనే ఈ సినిమా వస్తుంది. ఐతే బుచ్చి బాబు సినిమా పూర్తి కాగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా సుకుమార్ సినిమా చేయాలని చూస్తున్నాడు రామ్ చరణ్. ఆర్సీ 17 సినిమా విషయంలో సుకుమార్ మాస్టర్ ప్లానే వేసినట్టు తెలుస్తుంది. ఆర్సీ 16 సినిమా నెక్స్ట్ ఇయర్ దాకా పట్టేలా ఉంది. ఈలోగా కంప్లీట్ ప్రీ ప్రొడక్షన్ ని పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నాడు.

అంతేకాదు చరణ్ కి సంబందించిన పోర్షన్స్ కాకుండా మిగతా పార్ట్ ముందే షూట్ చేసేలా చూస్తున్నారు. సో అలా చేయడం వల్ల సినిమాకు ఎక్కువ టైం తీసుకునే ఛాన్స్ ఉండదు. ఆర్సీ 17 సినిమాను కేవలం చరణ్ తో ఒకే ఏడాదిలో పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నాడట సుకుమార్. 2026లో బుచ్చి బాబు సినిమా పూర్తై రిలీజ్ అయితే 2027 ఎండింగ్ కల్లా సుకుమార్ సినిమా కూడా రిలీజ్ చేసే ప్లాన్ చేస్తున్నారు. ఐతే చరణ్ సినిమా పూర్తి చేసి సుకుమార్ పుష్ప 3 సినిమా కూడా చేయాలనే ప్లాన్ లో ఉన్నాడు. మైత్రి నిర్మాత రవి శంకర్ పుష్ప 3 2028 లో ఉంటుందని సరదాగా చెప్పే ఛాన్స్ ఉండదు. ఆయనకు సుకుమార్ సినిమాల ప్లానింగ్ పై క్లారిటీ ఉంది కాబట్టే అలా చెప్పి ఉండొచ్చని అంటున్నారు.

## సమంతకు హనీ బన్నీ అవార్డ్





సమంత ఓవైపు మయోసైటిస్ కి చికిత్స పొందుతూనే, సిటాడెల్ సిరీస్ లో నటించిన సంగతి తెలిసిందే. సిటాడెల్- హనీ బన్నీలో క్లిష్టమైన స్టంట్స్ తో అదరగొట్టేసింది. అయితే ఈ శ్రమ వృథా పోలేదు. సామ్ నటన, యాక్షన్ సీన్స్ కి ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చింది. మాతృకలో ప్రియాంక చోప్రా నటన కంటే, భారతీయ వెర్షన్ రీమేక్ లో సమంత నటనకు ఎక్కువ గుర్తింపు దక్కింది. ఇప్పుడు సిటాడెల్: హనీ బన్నీలో తన నటనకు సమంత రూత్ ప్రభు ఉత్తమ నటిగా ఓటీటీ అవార్డును గెలుచుకుంది. రాజ్ డికె దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో వరుణ్ ధావన్ కూడా ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. న్యూస్18 షోషా రీల్ అవార్డ్స్ 2025 ఉత్సవాల్లో పాల్గొన్న సమంత ఆనందానికి అవధుల్లేవ్. అవార్డ్ అందుకున్న సమంత కళ్లలో మెరుపులు కనిపించాయి. తన హార్డ్ వర్క్‌కి తగిన గుర్తింపు లభించిందనే ఆనందం తన కళ్లలో కనిపించింది. హీరామండి లో నటించిన మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితీరావ్ కూడా ఉత్తమ నటి అవార్డ్ కోసం పోటీపడ్డారు. కానీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డ్ సమంతను వరించింది. కిల్లర్ సూప్‌లో నటనకు గాను కొంకణా సేన్ శర్మ కూడా నామినేషన్లలో ఉన్నారు. ప్రైమ్ వీడియో సిరీస్ భారతీయ వెర్షన్ అయిన సిటాడెల్: హనీ బన్నీ సమంతను పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆవిష్కరించింది. వెబ్ సిరీస్ లో సామ్ ప్రమాదకరమైన, రహస్య మిషన్‌లో ఏజెంట్‌గా నటించింది. ఆమె భర్తగా వరుణ్ ధావన్ నటించాడు. ఈ ఏడాదంతా సమంత బిజీగా ఉంది. ప్రస్తుతం నిర్మాతగా మా ఇంటి బంగారం చిత్రీకరణపైనా సామ్ దృష్టి సారించింది. రాజ్ డికే నిర్మిస్తున్న రక్త్ బ్రహ్మాండ్‌లోను కీలక పాత్రలో నటిస్తోంది. సినిమా, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రెండింటిలోనూ షోషా రీల్ అవార్డ్స్‌ని అందిస్తున్న సంగతి తెలిసిందే.

## బ్రహ్మానందంపై నిర్మాత ఎస్ కేఎన్ స్పీచ్‌కు ప్రశంసలు

అత్యధిక చిత్రాల్లో నటించి గిన్నీస్ బుక్ లో స్థానం సంపాదించుకున్న హాస్య బ్రహ్మ బ్రహ్మానందం చిరకాలం మనల్ని నవ్విస్తూనే ఉండాలని అన్నారు ప్రముఖ నిర్మాత ఎస్ కేఎన్. మహా కుంభమేళాలో 150 ఏళ్ల వయసున్న సాధువులను





చూశామని, బ్రహ్మానందం కూడా అలా తరతరాలు నవ్వులు పంచాలని ఎస్ కేఎన్ కోరారు. సప్తగిరి లీడ్ రోల్ చేసిన పెళ్లికాని ప్రసాద్ సినిమా ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్నారు ఎస్ కేఎన్. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం గురించి నిర్మాత ఎస్ కేఎన్ ఇచ్చిన స్పీచ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక దిగ్గజ హాస్య నటుడిని గౌరవిస్తూ ఎస్ కేఎన్ మాట్లాడిన మాటలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయి. ఎస్ కేఎన్ స్పీచ్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలకు బ్యాక్ బోన్‌గా నిలిచారని చెప్పారు ఎస్ కేఎన్. బ్రహ్మానం దం వీడియో చూడనిదే మాకు రోజు గడవదని, ఆయన తన కామెడీతో మనకు స్ట్రెస్ బస్టర్ అయ్యారని ఎస్ కేఎన్ అన్నారు.

## 'పెళ్లి కాని ప్రసాద్'తో 100% ఆడియన్స్‌ని నవ్విస్తాం: హీరో సప్తగిరి

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి ముఖ్య అతిధులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. హీరో సప్తగిరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. బ్రహ్మానందం మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుకి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈ సినిమాకి అండ దండ కొండ లాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్ గారికి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డి గారికి థాంక్యూ. ఎస్విసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలా రోజుల తర్వాత నాకు మంచి కంటెంట్‌తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలా మంచి డైరెక్టర్ అవుతాడు. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.





క్రితిక కామ్రా

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044